
# కరీంనగర్ వార్త

గురువారం 5, జనవరి 2023 | 16 పేజీలు

## నేడు 30 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన

- హాజరుకానున్న మంత్రి హరీష్ రావు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ధర్మారం మండలం నందిమేడారంలో నిర్మించే 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రి భవన నిర్మాణానికి రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు నేడు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 3.45గంటలకు జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం నుంచి మంత్రి హరీష్ రావు రోడ్డు మార్గం ద్వారా బయలు దేరి సాయంత్రం 4.15 నిమిషాలకు ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చేరుకుంటారు. నంది మేడారం గ్రామంలో నిర్మించనున్న 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేసి తదుపరి గ్రామంలో ఏర్పాటు చేసే బహిరంగ సభలో మంత్రి పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం సాయంత్రం 5.30గంటలకు రోడ్డు మార్గం ద్వారా హైదరాబాదకు మంత్రి బయలు దేరి వెళ్తారు.




# పోటీ పరీక్షలకు సమాయత్తం

కోచింగ్ సెంటర్లలో చేరేందుకు ఆర్థిక స్థోమత లేని నిరుద్యోగులు ఇళ్లకే పరిమితమై పోటీ పరీక్షల్లో ప్రతిభను చాటుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఎంతో మంది కోచింగ్ సెంటర్ల బాట పట్టారు. కొందరు హైద్రాబాద్ వెళ్లగా మరి కొ ందరు ఆయా గ్రామాల నుండి జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో కోచింగ్ సెంటర్లలో చేరి పోటీ పరీక్షలకు సమాయాత్తమవుతున్నారు. రాష్ట్రంలో ప్రతి ఏటా గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసే వారి సంఖ్య వేల సంఖ్యలో ఉంది.

**నోటిఫికేషన్‌ల జారీతో ప్రిపరేషన్‌లో నిమగ్నమైన నిరుద్యోగులు**

**కోచింగ్ బాట పట్టిన యువత**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్స్ జారీ చేయడంతో నిరుద్యోగ యువతీ యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్కటిగా నోటిఫికేషన్స్ ఇస్తుండడంతో నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. కొంత కాలంగా ప్రైవేట్, పార్ట్‌టైం ఉద్యోగాలు చేస్తున్న వారంతా దరఖాస్తులు చేయడం, ప్రిపేరవడంలో నిమగ్నమయ్యారు. అవకాశాలు ఉన్న వారు కోచింగ్‌లకు వెళ్తుండగా మరి కొందరు పోటీ పరీక్షల మెటీరియల్‌ను సమకూర్చుకుని ఇళ్ల వద్దనే ప్రిపేర్ అవుతున్నారు.



2 లో..

23,225కోట్ల టర్నోవర్ సాధించిన

# సింగరేణి



- గత ఏడాదిపై 23శాతం వృద్ధి
- సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ వెల్లడి

గోదావరిఖని/యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త: ఈ ఆర్థిక సంవత్సరం సింగరేణి సంస్థ డిసెంబర్ నెలతో ముగిసిన మూడు త్రైమాసాకాంతానికి ఆల్ టైం రికార్డుగా **23,225** కోట్ల రూపాయల టర్నోవర్ సాధించిందని సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే కాలానికి గత ఆర్థిక సంవత్సరం సింగరేణి సాధించిన **18,956** కోట్ల రూపాయల టర్నోవర్‌పై ఇది **23**శాతం అధికమని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం **2021-22**లో సింగరేణి వార్షిక టర్నోవర్ **26,61** కోట్ల రూపాయలు కాగా ఈ ఆర్థిక సంవత్సరాంతానికి సంస్థ టర్నోవర్ రూ.**34**వేల కోట్లకు చేరుకునే అవకాశాలున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ ఈ డిసెంబర్‌తో ముగిసిన మూడవ త్రైమాసికం చివరి నాటికి సాధించిన మొత్తం టర్నోవర్‌లో బొగ్గు అమ్మకం ద్వారా రూ.**19,934** కోట్లు, విద్యుత్ అమ్మకాల ద్వారా **3,291** కోట్ల టర్నోవర్ సాధించిందని వెల్లడించారు.

2లో...

## అయిల్ ఎగుమతి చేసే దిశగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలి



- డిమాండ్ తగ్గని ఏకైక పంట అయిల్ పామ్
- అయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి
- మంత్రి గంగుల కమలాకర్

2లో...

## మంత్రి గంగులకు పితృ వియోగం



2లో...

కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త: రాష్ట్ర బీసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య బుధవారం సాయంత్రం గుండెపోటుతో కరీంనగర్ క్రిస్టియన్ కాలనిలోని స్వగృహంలో మృతి చెందారు.

## అంధుల జీవితాల్లో వెలుగులు నింపింది లూయిస్ బ్రెయిలీ

- జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్



2 లో..

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** స్పర్శ ద్వారానే అక్షర జ్ఞానాన్ని, ప్రపంచ జ్ఞానాన్ని తెలుసుకునే మార్గాన్ని కనిపెట్టి అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి లూయిస్ బ్రెయిలీ అని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని నియామకం సరే

- మండలాల అధ్యక్షుల నియామకాలేప్పుడూ - ఏళ్ళుగా అధ్యక్షులుగా ఒక్కరికే పట్టమేంటి

2లో...




# అయిల్ ఎగుమతి చేసే దిశగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలి

మొదటి పేజీ తరువాయి...

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** అయిల్ పామ్ పంటను ఎక్కువగా సాగు చేసి, విదేశాలకు ఎగుమతి చేసే దిశగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో లోహియా ఎడిబుల్ అయిల్ పామ్, తోటల సాగుపై రైతుల కోసం నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ... ప్రపంచంలో ఒక్కో ప్రాంతంలో వివిధ రకాల ఆహారపు అలవాట్లు ఉంటాయని వాటికి అనుగుణంగానే పంటలను పండించుకోవడం జరుగుతుందన్నారు. ప్రాంతం, దేశం ఏదైనా ఖచ్చితంగా ఉపయోగపడేది కేవలం వంట నూనె మాత్రమే అని, ప్రపంచవ్యాప్తంగా అయిల్‌కు భారీగా డిమాండ్ ఉందని తెలిపారు. అందుకు అనుగుణంగా అయిల్ పామ్‌ను రైతులు సాగు చేయాలని సూచించారు. అయిల్ పామ్‌ను సాగును ప్రోత్సహించేలా విత్తనాల పంపిణీ నుండి వాటి అమ్మకం వరకు లోహియా ఎడిబుల్ సంస్థ బాధ్యత వహిస్తుందని పేర్కొన్నారు. అయిల్ పామ్ పంట మొండి రకమని, వరి పంటకు అందజేసే నీటిలో ఒక వంతు నీరు మాత్రమే సరిపోతుందని అన్నారు. ఎటువంటి వాతావరణంలో అయినాసరే సునాయాసంగా తట్టుకొని నిలబడుతుందని తెలిపారు. వీటిని ఒకసారి నాటిన తరువాత మూడున్నర సంవత్సరాల వరకు అంతర్ పంటలుగా కూరగాయలను సాగు చేయాలని తెలిపారు. ఆ తర్వాత మొక్కలు ఎదిగా దాదాపు 30 సంవత్సరాల వరకు పంట దిగుబడిని అందిస్తుందని పేర్కొన్నారు. అతితక్కువ నిర్వాహణ వ్యయంతో, అయిల్ పామ్ పంటను స్వయంగా పండించాలని అన్నారు. 45 ఎకరాల్లో సాగు చేయడం జరుగిందని వెల్లడించారు. పండించిన పంటను సంస్థకు అందించిన వెంటనే రైతుకు నగదును అందించడం జరుగుతుందన్నారు. ఎత్తు తక్కువగా ఉండే లెమ్ వెరియంట్ వంటి కొత్త పంటను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ అయిల్ పామ్ సాగును ఖమ్మం జిల్లా సత్తుపల్లి రైతులు విజయవంతంగా చేశారని, రైతులందరు సత్తుపల్లిని సందర్శించి అక్కడి రైతుల అభిప్రాయాలను, వారి అనుభవాలను తెలుసుకోవాలని సూచించారు. భారతదేశం 90 నుండి 95 శాతం నూనెను దిగుమతి చేసుకుంటుందని, అయిల్ పామ్ పంటను సాగుచేసి ఎగుమతి చేసే దిశగా భారతదేశం ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ మాట్లాడుతూ... అయిల్ పామ్ పంట సాగుపై దృష్టిని సారించి అందరికి ఆదర్శంగా నిలవాలని రైతులకు సూచించారు. పంటను, డ్రిప్‌ను సబ్సీడిపై అందించడం జరుగుతుందని తెలిపారు. అతి తక్కువ నిర్వాహణ వ్యయం గల అయిల్ పామ్‌ను సాగు చేసి రాబోయే రోజుల్లో అధిక దిగుబడిని రైతులు పొందాలని తెలిపారు. వరిసాగులో సగం కన్న తక్కువ నీటిని అందించి, ఈ పంటను సాగు చేయవ్చని పేర్కొన్నారు. పంటకు కోతుల, పక్షుల బెడద ఉండదని, పంట కొనుగోలు బాధ్యత మొత్తం లోహియా ఎడిబుల్ సంస్థ వహిస్తుందని స్పష్టం చేశారు. రైతులు వారి పొలాలలో అయిల్ పామ్‌ను సాగుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, సతీష్‌కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, ఆత్మ పిడి ప్రియదర్శిని, శిక్షణ కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, లోహియా సంస్థ అధికారి రంగ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని నియామకం సరే

మొదటి పేజీ తరువాయి...




**రామగిరి, జనవరి04, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కొన్ని జిల్లాల్లో ఉన్న అధ్యక్షులను మార్చి నూతన అధ్యక్షులను ఇటీవలే రాష్ట్ర అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే పెద్దపల్లి జిల్లాలోని ఒకటి రెండూ మండలాల్లో ఏళ్ళుగా ఒక్కరే కొనసాగుతున్నారని తమకు పట్టమేప్పుడని కళ్ళకు కాయలు కాసేలా ఏళ్ళుగా పార్టీ ఆదేశాలతో పనిచేస్తూ ఎదురుచూస్తున్నారు. అయితే పార్టీలో గత కొన్నేళ్లుగా అధ్యక్షులుగా కొనసాగుతున్న వారినే కొనసాగించడం వల్ల ఒక్కరిద్దరూ సినీయర్లకు అవకాశం లభించడం లేదని పలువురు యువ, సీనియర్ నాయకులు కొంత ఆందోళనకు గురైతున్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది. దీనిపై పార్టీలోని పెద్దలు దృష్టి పెట్టకుంటే తమ పార్టీకి నష్టం కలిగే అవకాశాలు ఉంటాయని ఆందోళన చెందుతున్నారని విశ్వసనీయ సమాచారం. ఇలాంటి క్రమంలో పార్టీలోని పెద్దలు వారిని మార్పు చేయడమే ముఖ్యమని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**మండలాల అధ్యక్షుల నియామకాలేప్పుడూ..:** అదే విధంగా నూతనంగా జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన మక్కన్ సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రథమంగా చేపట్టవలిసిన తక్షణ బాధ్యత కూడా జిల్లాలో ఉన్న మండలాల అధ్యక్షులు పనితీరు, వారు చేస్తున్న పార్టీ అభివృద్ధి పనులను పరిశీలించాల్సిన అవసరం ఉందని. అదే విధంగా ఒకరిద్దరిపై కార్యకర్తల్లోంచి, ప్రజల్లోంచి అధిష్టానంకు వస్తున్న వివిధ కాంప్లిమెంట్స్‌ను పరిశీలించాల్సిన అవసరం ఉందని, అనంతరం అన్ని మండలాల్లో కొనసాగుతున్న అధ్యక్షులను, కమిటీలా మార్పు చెయాలా.? లేకా ఒకటిరెండూ మండలాల్లోని అధ్యక్షులను, కమిటీల మాత్రమే మార్పు చేస్తూ మిగితా వారిని కొనసాగిస్తూ ప్రకటించాలా.? అనే నిర్ణయను జిల్లాలోని సీనియర్ నాయకులతో చర్చించి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని అందరిని కలుపుకుంటూ ప్రస్తుత పరిస్థితుల్లో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అభిప్రాయం కార్యకర్తల్లోంచి వ్యక్తమైతుంది. అదే విధంగా తక్షణమే ఈ ఒకటిరెండూ మండలాల్లోని అధ్యక్షులను, కమిటీల ప్రకియ ఇప్పుడు చేయాల్సిన అవశ్యకత ఉందని కార్యకర్తల్లోంచి వినిపిస్తుంది. దీనిపై జిల్లా నూతన అధ్యక్షులు పునర్‌పరిశీలించి జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాల అధ్యక్షులను కమిటీలను కొనసాగిస్తారో.? లేక వీరిలో కొందరైనా మార్పులుచేసి నూతన అధ్యక్షులతో పాటు ఆయా మండలాల్లో నూతన కమిటీలను నియమిస్తారో.? అదే విధంగా మంథని నియోకవర్గంలోని నాలుగు మండలాల సంబంధించి అధ్యక్షులను గతంలో మాదిరిగానే (ఏఐసీసీ కార్యదర్శి) మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబే నాలుగు మండలాల అధ్యక్షుల నియమకం నిర్ణయం ప్రకటించి మంథని నాలుగు మండలాల అధ్యక్షుల నియమకం నిర్ణయంను వ్యక్తం చేస్తారో.? నని వివిధ ఆశ వాహులు, కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు. ఏది ఏమైనా ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు త్వరితిన గత ఏళ్ళుగా పార్టీ అధ్యక్షులుగా పనిచేస్తున్న అధ్యక్షుల పనీతీరును, ఒకరిద్దరు అధ్యక్షులుగా ఏళ్ళుగా పార్టీకి చేసిన సేవలను పునర్ పరిశీలించి, పార్టీ ఆదేశాలో ప్రజల సమస్యల పరిష్కారంకు నిరంతరంగా కృషిచేస్తూ పార్టీలో క్రమశిక్షణను కొనసాగుతున్న వారిని గుర్తించాలని పార్టీలోని మరికొందరు క్రింది స్థాయికార్యకర్తల మానోభావాల్లోంచి అభిప్రాయం వ్యక్తంమైతుంది. అదే విధంగా మంథని నియోకవర్గంలోని ఒకటి రెండూ మండలాల్లో పార్టీని నమ్ముకొని నిరంతరంగా పని చేస్తున్న వారికి నూతన అధ్యక్షులుగా, నూతన కమిటీల్లో అవకాశంను కల్పించాలని అభిప్రాయం వినిపిస్తోంది. మరీ దానికి అనుగుణంగా మంథని నియోకవర్గంలోని ఒకటి రెండూ మండలాల్లో మార్పులు చేసి సీనియర్లకు నూతన అధ్యక్షులుగా, అదే విధంగా నూతన కమిటీల్లో యువతకు అవకాశంను కల్పిస్తారో వేచి చూడాలి.

# పోటీ పరీక్షలకు సమాయాత్తం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, యూనివర్సిటీలలో కష్టపడి చదువుతూ డిగ్రీలు పొందుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేక ప్రైవేట్ రంగంలో పనిచేయాలంటే ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే. ఏదో ఒక పని చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఉద్యోగ అవకాశాలు దొరకక ఉపాధి అవకాశాలతోనే సరిపెట్టుకుంటున్నారు. ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న వారు చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడవక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో పర్మినెంట్ ఉద్యోగాలు ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రైవేట్ ఉద్యోగాలను వదులుకుని కొందరు, సెలవులు పెట్టుకుని మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ రంగంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు సైతం పోటీ పరీక్షలు రాసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందేందుకు సమాయాత్తం అయ్యారు. సెలవులు కూడా పెట్టుకుంటున్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీస్ క్రమబద్దీకరణ అవుతుందో లేదో అనే సందేహంతో ముందు జాగ్రత్త చర్యగా పోటీ పరీక్షలు రాయాలని నిర్ణయించుకున్నారు. ఎలాగైనా ప్రతిభను చాటుకుని ప్రభుత్వ ఉద్యోగాలు పొందేందుకు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. అప్పు తెచ్చి అయినా సరే కోచింగ్‌కు వెళ్లి పోటీ పరీక్షల్లో మెరిట్ సాధించాలనే దృఢ నిశ్చయంతో కొందరు నిరుద్యోగులు ముందుకు సాగుతున్నారు. కొంత కాలంగా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయకుండా కాలయాపన చేసింది. నిరుద్యోగులు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఎన్నో ఆందోళనలు చేపట్టారు. త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో ప్రభుత్వం కూడా ముందు చూపుతో నిరుద్యోగ సమస్య తీర్చాలనే ఉద్దేశ్యంతో కొన్ని నోటిఫికేషన్లు కూడా జారీ చేసింది. నిరుద్యోగులు దరఖాస్తులు చేస్తున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం వివిధ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి గాను రాష్ట్ర వ్యాప్తంగా 42,293 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసింది. 2022 మార్చిలో ముఖ్యమంత్రి కెసిఆర్ 80 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొలువుల భర్తీకి నోటిఫికేషన్లు ఒక్కొక్క టిగా జారీ చేస్తున్నారు. పోలీస్ నియామకాలు, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీష న్, మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఏడాదిలో పోటీ పరీక్షలు నిర్వహించి నియామకాలను చేపట్టనున్నారు. తెలంగాణ గురుకుల విద్యా సంస్థల నియామకాల బోర్డు సైతం వివిధ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో 12 వేల వరకు పోస్టులను భర్తీ చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తుంది. వారం, పది రోజుల్లో నోటిఫికేషన్లు కూడా జారీ చేసే అవకాశాలు కనిపిస్తు న్నాయి. అంతే కాకుండా టిఎస్‌పిఎస్‌సి లెక్చరర్లు, ఎఎంవిఐ, లైబ్రేరియన్, అకౌంటెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసింది. పురపాలక పట్టణాభివృద్ధిశాఖ, ఇంటర్ విద్య కళాశాల విద్యా ్యవిభాగం పరిధుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను నింపేందుకు నోటిఫికేషన్లు జారీ చేసింది. శాఖల వారీగా ఖాళీ పోస్టుల వివరాలను ఆయా శాఖల వెబ్‌సైట్‌లో ఉంచారు. దీంతో నిరుద్యోగులంతా ఒక్కసారిగా ప్రిపరేషన్‌కు సిద్ధమవుతున్నారు. వచ్చిన అవకాశాన్ని చేజార్చుకోకుండా జీవితంలో స్థిరపడాలనే ఉద్దేశ్యంతో ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించాలనే లక్ష్యంతో పోటీ పరీక్షలకు సిద్ధం కావడంలో భాగంగా పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు.

# అంధుల జీవితాల్లో వెలుగులు నింపింది లూయిస్ బ్రెయిలీ

మొదటి పేజీ తరువాయి...



బుధవారం లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ శాతవాహన యూనివర్సిటి దగ్గర ఉన్న లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ... అంధులు బ్రెయిలీని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. బ్రెయిలీ కనుగొన్న లిపి ప్రపంచమంతా ఉన్న అంధుల జీవితాల్లో వెలుగు నింపిందని అన్నారు. లూయిస్ స్పూర్తితో, ఎంతోమంది అంధులు జీవితంలో ఎన్నో మైలు రాళ్ళను దాటారని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో రంగాల్లో అంధులు ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం జాతీయ అంధుల సమాఖ్య కరీంనగర్ శాఖ అధ్వర్యంలో రేకుర్తి ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ట్రైని కలెక్టర్ లెనిన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. అంధులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకొని చేతికర్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, అంధుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ నర్మద, సిడిపివోలు కస్తూరి, ఉమారాణి, డిసిపివో శాంత, సఖి అడ్మిన్ లక్ష్మీ, అంధుల జాతీయ సమైక్య జిల్లా అధ్యక్షుడు సురేష్, అడ్వైజర్ నరసయ్య, కో-ఆర్డీనేటర్ రాజయ్య, కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 23,225కోట్ల టర్నోవర్ సాధించిన

# సింగరేణి

మొదటి పేజీ తరువాయి...

ఈ విధంగా గతేడాది సాధించిన బొగ్గు అమ్మకాలపై 24శాతం వృద్ధిని, విద్యుత్ అమ్మకాలపై 15శాతం వృద్ధిని నమోదు చేశామని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి 9 నెలల కాలంలో సింగరేణి 472లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని, అదే పరిమాణంలో బొగ్గు రవాణాను జరిపిందని, ఇదే ఒరవడితో వార్షికాంతానికి సుమారు 70మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరిగే అవకాశాలున్నాయని, తద్వారా రికార్డు స్థాయిలో రూ.34వేల కోట్లకు పైగా టర్నోవర్ సాధించనున్నామని ఆయన వివరించారు.



# మంత్రి గంగులకు పితృ వియోగం

మొదటి పేజీ తరువాయి...

గంగుల మల్లయ్యకు నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు కాగా అందులో మంత్రి గంగుల కమలాకర్ చిన్న కుమారుడు. తండ్రి మృతితో మంత్రి గంగుల ఇంట విషాదఛాయలు అలుముకున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు గంగుల మల్లయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.



# ఆహార దినోత్సవం ఘనంగా జరుపుకున్న క్రీసెంట్ పాఠశాల

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి,కాల్వశ్రీరాంపూర్ లలో గల క్రీసెంట్ ఉన్నత పాఠశాలలు ఇప్పలపల్లి గ్రామ ఆవరణలో గల రెడ్డి ఫంక్షన్ హాల్‌లో బుధవారము ఆహార దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థునీలు స్వయంగా తయారు చేసిన తినుబండారాలు 120 రకాల వంటకాలు చేసి ప్రదర్శించారు. ప్రదర్శనకు వచ్చినవారు సంక్రాంతి వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.వీటిలో చికెన్ బిర్యాని,ఎగ్ బిర్యానీ,చికెన్ 65 అంబలి మొలకలు రాగిజావా,బాలుష ఫ్రూట్స్ పకోడి,వెజ్ బిర్యానీ తదితర వంటకాలు అందరిని అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చినుముల రాకేష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తినుబండారాలు తయారుచేసిన పిల్లలను అభినందించారు. చదువు గొప్పతనం గురించి పిల్లలకు వివరించారు. వీరితోపాటు క్రీసెంట్ పాఠశాలల అధినేత సయ్యద్ వజహతుల ఆయాజ్ కాల్వశ్రీరాంపూర్ మండలం అధ్యక్షులు నూనేటి సంపత్‌కుమార్,జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,ఉపాధ్యాక్షులు జూకాంటి శిరీష అనిల్,ఇప్పలపల్లి సర్పంచ్ సంగీత మహేందర్,ఉపసర్పంచ్ సాగర్,కాల్వశ్రీరాంపూర్ సర్పంచ్ ఆడేపు శ్రీదేవి రాజు,ఉపసర్పంచ్ కర్ణాకర్‌రావు,పెగడపల్లి సర్పంచ్ సుజాత రమేష్,లక్ష్మీపురం సర్పంచ్ బండ రవీందర్‌రెడ్డి,మడిపల్లి సర్పంచ్ రాణి మోహన్,పిఎసిసి ఉపాధ్యక్షులు కామెడీ సంధ్య వెంకటరెడ్డి,కాల్వశ్రీరాంపూర్ ఎస్‌ఐ రాజవర్ధన్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ నసీర్,ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు ,విద్యార్థుల,తల్లిదండ్రులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



## దళితుల ఆర్థికాభివృద్దే సీఎం సంకల్పం

### దేశం గర్వించేలా పథకం జెడ్పి చైర్మెన్ పుట్ట మధు

రామగిరి, జనవరి04, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని ఆయా గ్రామాల్లో ఎస్సిలు, ఎస్టిలు వెనుకబడి ఉంటారని వారి ఆర్థికాభివృద్ధే రాష్ట్ర సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సంకల్పమని అన్నారు. అందులో భాగంగానే దేశం గర్వించేలా దళితబంధు పథకంను ప్రవేశాపెట్టారని బుధవారం జిల్లా పరిషత్ చైర్మెన్ పుట్ట మధుకర్ అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని ప్రజాపరిషత్తు కార్యలయంలో ఆవరణలో లొక్కకేసారం గ్రామంకు చెందిన దళితబంధు పథకంలోని వివిధ యూనిట్లను ఎంచుకున్న లబ్దిదారులకు మంజూరైనా యూనిట్లను ఏఎంసీ చైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్‌తో కలిసి చైర్మెన్ పుట్ట మధకర్ పంపిణీ చేశారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడి సంక్షేమం గురించి నిరంతరంగా ఆలోచన చేయ్యడం ఒక ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు. దళితబంధులో లబ్ధిపొందిన ప్రతి ఒక్కరు ఉపాధిని మెరుగు పర్చుకుంటూ ఆర్థికాభివృద్ధి చెందలని అంకాక్షించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఆరేళ్ళి దేవక్క, ఎంపిడిఓ రమేష్ జెడ్పిటీసీ మ్యాదరబోయి శారధ, వైస్ కాపురబోయిన ఎంపిపి శ్రీదేవి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, అధికారులు, దళితబంధు లబ్ధిదారులు తదితరులున్నారు.



## ఎస్ఎస్ఓ లక్ష్మినారాయణ కుటుంబంను ఓదార్పు

రామగిరి, జనవరి04, ప్రభాతవార్త

మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో సీనియర్ సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మినారాయణ కుటుంబంను సంబంధిత సెక్యూరిటీ విభాగంలోని ఉద్యోగులు బుధవారం ఓదార్చారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని సీనియర్ సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మినారాయణ తల్లి, ఇనుగాల మల్లమ్మ (90) గత ఐదు రోజుల క్రితం ఆనరోగ్యాల కారణాలతో మరణించింది. ఈక్రమంలో బుధవారం ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మినారాయణ సొంత గ్రామం పులిగిళ్ల (పర్కాల) ఇంటికి వెళ్ళి ఇనుగాల లక్ష్మినారాయణతో పాటు కుటుంబ సభ్యులైన ఇనుగాల చంద్రయ్య, ఇనుగాల కుమార్‌స్వామిలను పర్మామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం అమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళుర్పించారు. ఈకార్యక్రమంలో సెక్యూరిటీ విభాగంలోని ఉద్యోగులు మాజీ ఫిట్ సెక్రటరీ కొత్తపల్లి సదానందం, టీబీజీకేఎస్ జీఎం కమిటీ సభ్యులు ఇసంపల్లి రమేష్, తిరుపతి, తోట రాజేశం, అర్జున్, ఆనంద్, హరికిరణ్, శ్రీనివాస్, లక్ష్మణ్‌రావు, రామస్వామి, లక్ష్మిరాజం, పులిపాక రాజన్న, కారుపాకల సుధాకర్, తదితరులున్నారు.



## జాతీయ సంఘాలు కాంట్రాక్టు కార్మికులను మోసం చేశాయి-ఆకుల

రామగిరి, జనవరి04, ప్రభాతవార్త

సింగరేణి సంస్థలో చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న కాంట్రాక్టుకార్మికులను జాతీయ సంఘాలు మోసం చేశాయని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న బుధవారం ఆరోపించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకానీలో కాంట్రాక్టు కార్మికులతో కలిసి ఆయన మాట్లాడారు. 11వ వేజ్‌బోర్డులో కాంట్రాక్టు కార్మికులకు మొదటి క్యాటగిరీ వేతనం అమలు చేయాలని గతంలోనే ఢీల్లీ, కలకత్తా, హైదరాబాద్‌ల్లో జరిగిన వేజ్‌బోర్డుల్లో పాల్గోన్న జాతీయ సంఘాలకు, సింగరేణి అధికారులకు వినతి పత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు. ఈక్రమంలో హామీలు ఇచ్చిన సంఘాల్లో ఒక సంఘం కూడా ఆ దిశగా ప్రయత్నించలేదన్నారు. గత సెప్టెంబర్ కాంట్రాకు కార్మికులు నిరవధిక సమ్మెలో జాతీయ సంఘాలు కార్మికులకిచ్చిన హామీ అరచేతిలో వైకుఠం చూపించారని మండ్డిపడ్డారు. సంస్థతో పాటు జాతీయ సంఘాలు కూడా కాంట్రాక్టు కార్మికుల కడుపుకొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయ్యే రోజుల్లో కాంట్రాకు కార్మికులు వివిధ సందర్భాల్లో చేసే పోరాటాల్లో వారి ప్రభావం తీవ్రస్థాయిలో ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు తదితరులున్నారు.



## సెస్ వైస్ చైర్మన్‌ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండల సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతిని సుద్దాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానం చేశారు.బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సెస్ వైస్ చైర్మన్ తిరుపతిని శాలువా కప్పి,పూలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు కాశవేణి మహేష్‌యాదవ్, కచ్చకాయల మహేష్,సుంకరి పర్శరాములు,శేఖర్,నాగరాజులు ఉన్నారు.



## నేరాలు-దారుణాలు

## ఇసుక లారీ ఢీకొని వృద్ధురాలు మృతి

సుల్తానాబాద్, ప్రభాతవార్త :

మున్సిపల్ పరిధిలోని స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఇసుక లారీ ఢీకొని



మండలంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన అన్నాడి బుచ్చమ్మ అనే వృధ్ధురాలు అక్కడికక్కడే మృతి చెందింది. వృద్ధురాలు అల్లిపూర్ నుండి బ్యాంకు పని పైన సుల్తానాబాద్ కు రావడంతో పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఇసుక లారీ డీ కొట్టింది. సోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. నిత్యం వందల ఇసుక లారీల రవాణా తో సుల్తానాబాద్ అంబేడ్కర్ చౌరస్తా ప్రమాధకరంగా మారింది.

## సింగరేణి కార్మిక కుటుంబాలకు రక్షిత మంచినీటిని అందించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కార్మిక కుటుంబాలకు రక్షిత మంచినీటిని అందించాలని డైరెక్టర్ పా ఎస్.చంద్రశేఖర్ రెడ్డిని హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ కలిసి వినతి పత్రాన్ని



సమర్పించారు. గత సంవత్సరం నుంచి సింగరేణి కార్మికులు నివసించే కాలనీలలో మురుగు నీరు రావడం వల్ల కార్మిక కుటుంబాలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని అన్నారు. దేశానికి వెలుగు పంచుతున్న కోల్‌బెల్ట్ ఏరియాకు పక్కనే గోదావరి పారుతున్న కనీస అవసరం అయిన మంచినీటికి నోచుకోకపోవడం చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి సిఎస్ఆర్ అండ్ డిఎంఎఫ్‌టి నిధుల ద్వారా నైనా ప్లాంట్లను ఏర్పాటు చేయాలని, లేదంటే రామగుండం కార్పొరేషన్ పరిధిలో నిరుపయోగంగా ఉన్న ఫిల్టర్ బెడ్లను ఉపయోగించి కార్మిక ప్రాంతాలకు యుద్ధప్రాతిపదికన మంచినీటిని సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయనతోపాటు యూనియన్ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ తదితరులున్నారు.

## చెన్నూరు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య యాదవ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

చెన్నూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌కు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం రాత్రి చెన్నూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌కు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## బస్తీ దవాఖాన ప్రారంభాన్ని అడ్డుకుంటాం

కోరుట్ల టౌన్ ప్రభాతవార్త

కోరుట్లలో మైనార్టీలకు జరుగుతున్న అన్యాయానికి కోరుట్ల పట్టణంలో



గురువారం మంత్రి హరీష్‌రావు బస్తీ దవాఖాన ప్రారంభానికి రావడాన్ని టీపీసీసీ డిలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు ఆదేశాల మేరకు అడ్డుకుంటామని కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎఆర్.అక్బర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెరాస ప్రభుత్వం ముస్లీం, మైనార్టీలను చిన్న చూపు చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రజియొద్దీన్, ఫక్రోద్దీన్, ఫైసాల్, ఫిరోజ్, యూసుఫ్, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## భవన యాజమానులతో సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కోరుట్ల మాస్టర్ ప్లాన్ ప్రకారం అయిలాపూర్ రోడ్ 60ఫీట్ల రోడ్డు వెడల్పు చేయుటకు గానూ రోడ్డుకు



ఇరువైపుల ఉన్న భవన యాజమానులతో సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు టీడీఆర్ గురించి అవగాహన కల్పించడంతో, రోడ్డు 60ఫీట్ల వెడల్పు చేయుటకు భవన యాజమానులు అందరూ సహకరిస్తామని తెలిపారు. రోడ్డు వెడల్పుకు కొంత సమయం ఇవ్వాలని కోరగా, మున్సిపల్ అధికారులు నెలరోజుల సమయమిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్, డీటీసీపీఓ శ్రీనివాస్, టీపీఎస్ రమ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని వివేకానందరోడ్‌లో గల తోట రాజు గురుస్వామి నివాసంలో బుధవారం శ్రీఅయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పాలెపు రాముశర్మ ఆధ్వర్యంలో శ్రీగణపతి, శ్రీసుబ్రహ్మణ్య, శ్రీఅయ్యప్పస్వామిల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అర్చకులు, పంచామృతాభిషేకాలు చేపట్టారు. అనంతరం అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదాన ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చిద్రాల నారాయణ, గాజేంగి లక్ష్మీపతి, గడ్డం మధు, అంబటి శ్రీనివాస్, జుంబర్తి రమేష్, చలిగంటి వినోద్‌కుమార్, గెల్లె శ్రీనివాస్, ఆరె లక్ష్మీనారాయణ, మహేష్, రోహిత్, శివ, కోడూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ మీడియా శిక్షణ శిబిరంలో జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త

హైదరాబాద్‌లోని బోయినిపల్లిలో గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో ధరణి



హత్ సే జోడో అభియాన్ ఎన్నికల కమీషన్, మీడియా, సోషల్ మీడియా అవగాహన శిక్షణ శిబిరంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం ధరణి పేరుతో రైతులను మోసం చేస్తున్న విధానాన్ని మండల స్థాయి నాయకుల నుండి కార్యకర్తలు వరకు అందరూ ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా అందరూ పనిచేయాలని సూచించారు.

## టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని కల్లూర్‌రోడ్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో మండల




విద్యాధికారి గంగుల నరేశం, కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు గడెల భూపతి ఆధ్వర్యంలో టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండలాధ్యక్షుడు చింత మోహన్‌ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు చింత సత ్యప్రకాష్, సంజీవరాణి, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, రాజయ్య, నాగరాజు, రమేష్, శ్రీనివాస్‌స్వామి, శివప్రసాద్, సలీముద్దీన్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ పార్టీకి రాజీనామా చేసిన రేకొండ గ్రామ ఉపసర్పంచ్

### ఏ పార్టీ తీర్థం పుచ్చుకుంటారో అని సోషల్ మీడియాలో చర్చలు ?

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల రేకొండ గ్రామ ఉపసర్పంచ్ చాడ మహిపాల్‌రెడ్డి తన సీపీఐ పార్టీ కార్యవర్గ సభ్యత్వంతో బాటు, భారత కమ్యునిస్టుపార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ఆపార్టీ గ్రామశాఖ కార్యదర్శికి వ్రాతపూర్వకంగా లేఖను అందజేసినట్లు తెలిసింది. గత గ్రామపంచాయితీ ఎన్నికల్లో సీపీఐ పార్టీ తరుపున 11వ వార్డు సభ్యుడిగా గెలుపొంది రేకొండ గ్రామ ఉపసర్పంచ్‌గా చాడ మహిపాల్‌రెడ్డి ఎన్నికయ్యారు. కొద్ది రోజుల క్రితం ఇదే చాడ మహిపాల్ రెడ్డి తన ఉపసర్పంచ్ పదవిపై కొంత మంది వార్డు సభ్యులు అవిశ్వాస తీర్మాణం పెట్టిన నేపథ్యంలో తన సీపీఐ పార్టీ నాయకులు సహకరించపోగా అవిశ్వాస తీర్మాణానికి ఆజ్యం పోశారని, ఇట్టి విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకుపోయినప్పటికి ఇప్పటి వరకు తనకు ఎలాంటి న్యాయం జరగలేదని చాడ మహిపాల్‌రెడ్డి వాపోతున్నట్లు సమాచారం. వ్యక్తిగత కారణాల వలన కూడా సీపీఐ పార్టీని వీడాలనే ఆలోచనకు వచ్చినట్లు తెలిసింది. చూడాలి ఏ పార్టీ తీర్థం పుచ్చుకుంటారో రేకొండ గ్రామ ఉపర్పంచ్ అని గ్రామస్థులు సోషల్ మీడియాలో చర్చించుంకుంటున్నట్లు సమాచారం. రాజీనామ పత్రం కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ కొడుతూ ప్రభాతవార్త వద్దకు చేరింది. ఉపసర్పంచ్‌తో బాటు రేకొండ గ్రామ వార్డు సభ్యుడు కూడా ఇదే బాటలో ఉన్నట్లు సమాచారం.




## పోటీలో సింగరేణి కీర్తిని ఇనుమడింపజేయాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

కోల్ ఇండియా లాన్ టెన్నిస్ పోటీలలో సింగరేణి కీర్తిని ఇనుమడింపజేయాలని ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ పిలుపునిచ్చారు. జనవరి



5 నుంచి మందమర్రిలో జరుగుతున్న కంపెనీ స్థాయి లాన్ టెన్నిస్ పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్న యైటింక్లయిన్ కాలనీలోని సిఇఆర్ క్లబ్ టెన్నిస్ క్రీడాకారులకు జిఎం క్రీడాదుస్తులను ఆవిష్కరించి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. సింగరేణి జట్టులో అత్యధికులు ఇక్కడి క్రీడాకారులేనని ఉండాలని అన్నారు. క్రీడాకారులకు తనవంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్జీ2 అధికార ప్రతినిధి గడిపల్లి రాజేంద్ర ప్రసాద్, సిఇఆర్ క్లబ్ కార్యదర్శి హమీద్, టెన్నిస్ క్రీడాకారులున్నారు.

## నేడు ఉచిత మెడికల్ క్యాంప్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో పెంచికల్‌పేట గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెంచికల్‌పేటతోపాటు సమీప గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## రామగుండం కమీషనరేట్‌లో నిషేదాజ్ఞల పొడగింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద ్యం సేవించడం, అనుమతి లేని డ్రోన్‌ల వినియోగం, డిజె సౌండ్స్‌పై కొనసాగుతున్న నిషేధాజ్ఞలను పొడగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి 01 నుంచి ఫిబ్రవరి 01 వరకు ఈ నిషేదాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. పరిస్థితులను బట్టి ఈ కాల పరిమితి పొడగించే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేదాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## అప్రెంటిషిప్ మేళా

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఐటిఐ ఫిట్టర్, వెల్డర్, టర్నర్, మెషినిస్ట్, మెకానిక్ డీజిల్, మెకానిక్ మోటార్ వెహికిల్ ట్రేడ్ పూర్తి చేసిన అభ్యర్థులకు ఈ నెల 9న 10.30గంటలకు ప్రభుత్వ ఐటిఐలో ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా నిర్వహించనున్నట్లు పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్, కన్వీనర్ ఎ.నర్సింహా రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకొని సరైన ధ్రువీకరణ పత్రాలతో పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐలో హాజరు కావాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలలో రాగిజావ పంపిణీ

మానకొండూర్,ప్రభాతవార్త : మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలోని దళిత కాలనీ విద్యార్థులకు శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాగి జావ బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి అన్న పూర్ణ ట్రస్ట్ నిర్వాహకులు ఎక్సైజ్ ఎస్సై చిరంజీవి, కానిస్టేబుల్ శేఖర్, దావ సంపత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ అనసూయ, జయప్రద, గౌతమి, కన్నం రమేష్, రామగిరి ఆంజనేయులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.






## టీఎస్ టీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ..

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం వద్ద టీఎస్



టీటీఎఫ్ నూతన క్యాలెండర్‌ను దూస రఘుపతి ఆవిష్కరించారు.బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రతి యేటా జిల్లాకు సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీరా మదన్‌లాల్, అనుముల కనకయ్య, సుల్తాన్ రాజు,పద్మ, లోకిని శారద, సుల్తాన్ శ్రీనివాస్, అంజయ్యలు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం..

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన చిప్ప సుజాత



కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. బుధవారం గ్రామంలోని యువ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చిప్ప సుజాత కుటుంబానికి వారి వంతుగా రూ. 5 వేల నగదు ఆర్థిక సాయం అందజేశారు.ఇక్కడ శ్రీనివాస్,ప్రవీణ్,బాల్‌రెడ్డి, మహేందర్‌లు ఉన్నారు.

## సుంకరి ఇస్సాదారుల సమస్యలు పరిష్కరించాలి..

### -డిప్యూటి తహసీల్దార్‌కు వినతి

కోనరావుపేట,ప్రభాతవార్త

కొంతకాలంగా సుంకరి ఇస్సాదారుల పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ సుంకరి ఇస్సాదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీరటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం కోనరావుపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీల మేరకు గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న వారి గ్రామసేవకుల వివరాలను అధికారులు సేకరించి,ప్రభుత్వానికి అందజేయాలని కోరారు. వాటి ద్వారా తమ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకులంగా ఉందని, వెంటనే అధికారులు వివరాలను సేకరించి అందజేయాలన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటి తహసీల్దార్ సత్యనారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయ గ్రామాల నుంచి గ్రామ సేవకులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజి వైస్ ప్రిన్సిపల్ డేవిడ్ ఆనంద్ తల్లి



ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.జగిత్యాల పట్టణ మార్కెట్‌లోని వెంకటేశ్వర టెంపుల్ చైర్మన్ మంచాల లవకుమార్ అన్న మంచాల భాస్కర్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట నాయకులు వోద్ది రామ్మోహన్‌రావు,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ బోడ్ల జగదీష్ తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక తరగతులలో విద్యార్థులకు స్నాక్స్ అందించాలి

### టిఆర్టీఎఫ్ పక్షాన డిఈవోకు వినతి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

పదవ తరగతి పరీక్షల సన్నద్ధత కోసం నిర్వహించు ప్రత్యేక తరగతులకు హాజరగు విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ అందించాలని టిఆర్టీఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు తుంగూరి సురేష్,ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్,జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డిని కలిసి బుధవారం నాడు



వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఉదయం 8.30 నిమిషాల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు పాఠశాలలోనే బోధనాభ్యసన ప్రక్రియలో నిమగ్నమై ఉంటున్నారని,ఉత్సాహవంతమైన భోదన అభ్యసన ప్రక్రియ కొనసాగుటకు సాయంకాలం విద్యార్థులకు స్నాక్స్ అల్పాహారం ఏర్పాటుకు టిఆర్టీఎఫ్ కోరుతుందన్నారు.పరీక్షలు ఆదివారం,రెండవ శనివారం కాకుండా పాఠశాల పనిదినం లోనే ఏర్పాటు చేయవలసిందిగా మనవి చేశారు.స్వగ్రామంలో పాఠశాల లేని బాలికా విద్యార్థుల పట్ల సానుకూలంగా స్పందించి, సాయంకాల బోధన సమయాన్ని తగ్గించుటకు,విద్యార్థుల గ్రామీణ పేదరికం దృష్టిలో ఉంచుకొని సాయంత్రం స్నాక్స్ విద్యాశాఖ నుండి అందించే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు బొల్లే చిన్నయ్య పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్స్ తొలగించాలని కమిషనర్‌కు వినతి

జగిత్యాల,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని ప్రధాన రహదారిపై గల స్పీడ్ బ్రేకర్స్ వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే తొలగించాలని కోరుతూ బుధవారం మున్సిపల్ కమిషనర్ నరేష్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించిన మున్సిపల్ కౌన్సిలర్లు.ప్రధాన రహదారిపై గల స్పీడ్ బ్రేకర్స్ వల్ల వాహనాలు రిపేర్ కావడంతో పాటు వాహనాదారులకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్న కారణంగా ఇబ్బందులు పడుతున్నారని,కావున ఇబ్బందికరంగా ఉన్న స్పీడ్ బ్రేకర్స్‌ను వెంటనే తొలగించాలని వినతిపత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బోడ్ల జగదీష్,పంబాల రామ్‌కుమార్, తోట మల్లికార్జున్,కూతురు రాజేష్,బద్దం లత,జగన్మోహన్‌రెడ్డి,వల్లపు రేణుక మొగిలి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

జగిత్యాల,ప్రభాతవార్త :

తెలంగాణ సాంస్కృతిక సారథులు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజల్లో వారికి



అర్ధమయ్యే రీతిలో పాటల ద్వారా మాటల ద్వారా చేరవేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ప్రతిష్టాత్మాకంగా పథకాలను తీసుకువచ్చి ప్రజలకు కొండంత అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి ఆదేశాల మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం ధర్మపురి మండలం తిమ్మాపూర్‌లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారులు.

## ఎమ్మెల్యేకు ప్రసాదం అందజేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రావణిప్రవీణ్

జగిత్యాల,ప్రభాతవార్త :

మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్ మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని



మహకాళేశ్వర్ జ్యోతిర్లింగం,ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని జగిత్యాల చేరుకొని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను కలిసి ప్రసాదం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.వెంట నాయకులు చెని నగేష్,అడెపు సత్యం ఉన్నారు.

## వెలమ సంక్షేమ మండలి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ పద్మనాయక కళ్యాణ మండపంలో పద్మనాయక వెలమ సంక్షేమ మండలి 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు



వెంకటేశ్వర రావు,ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రావు,కార్యవర్గ సభ్యులు వెలమ కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెంజర్ల రాజేష్‌పై చర్యలు తీసుకోవాలంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

ధర్మపురి, ప్రభాతవార్త :

హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ హిందువుల మనోభావాలు కించపరిచే విధంగా మాట్లాడిన రేంజర్ల రాజేష్‌పై చర్యలు తీసుకోవాలని స్థానిక హిందూ యువత ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కిరణ్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గాజు భాస్కర్ మాట్లాడుతూ కొందరు వ్యక్తులు అంబేద్కర్ ఫోటో అడ్డుపెట్టుకొని అంబేద్కర్ వారసులమని చెప్పుకుంటూ హిందూ దేవుళ్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రేంజర్ల రాజేష్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు.



# మెటుపల్లి వార్త

## బండి రుక్కమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు పరీక్షప్యాడ్ల పంపిణీ

మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని గుంజపడుగు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని పదవతరగతి విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన బండి రుక్కమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం బండి సంజీవ్ అధ్యక్షతన పరీక్ష



ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవిద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అదేవిధంగా కష్టాల్లో ఉన్నవారికి తోడుగా నిలువాలన్నారు. తన తల్లి ఆశయాన్ని నిలబెట్టడం కోసం తల్లిపేరుతో ఫౌండేషన్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. భవిష్యత్తులో మంథని నియోజకవర్గంలోని పేదవిద్యార్థుల కోసం తమ ఫౌండేషన్ ద్వార సహాయసహాకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మచ్చగుర్తి రఘు, రమేశ్, సాయి, అక్షయ్, ఊదరి తిరుపతితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బుచ్చయ్య కుటుంబాన్ని పరామార్శించిన కాంగ్రెస్ నాయకులు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలంలోని బిట్టుపల్లి గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల మహేందర్ తండ్రి పోగుల బుచ్చయ్య సంవత్సరీకం కార్యక్రమంలో



బుధవారం పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామార్శించారు. ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు ఆదేశాల మేరకు బిట్టుపల్లి గ్రామశాఖ అద్యక్షుని ఇంటికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు మహేందర్‌ను పరామార్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్కేపురం రాజేందర్, జిల్లా కాంగ్రెస్ సోషల్‌మీడియా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్, పోగుల సాగర్, వేల్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కర్నాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికలో శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త

త్వరలో కర్నాటక అసెంబ్లీకి జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక కార్యక్రమంలో కర్నాటక రాష్ట్ర ఇంచార్జీ ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు బుధవారం టికెట్ ఆశించే అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. కర్నాటక రాష్ట్రంలోని కొప్పల్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టికెట్ ఆశించిన అభ్యర్థులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపు గుర్రాలకే టికెట్ ఇచ్చే విధంగా అభ్యర్థులతో సమావేశం నిర్వహించి నివేదికను ఏఐసిసి అద్యక్షునికి అందించనున్నారు. ఆయన తో పాటు కర్నాటరా ష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## విద్యార్థులకు రాగి జావ పంపిణీ

మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని కాకర్లపల్లి గ్రామంలో బుధవారం శ్రీసత్యసాయి



అన్నపూర్ణ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేశారు. ఈ రాగి జావతో విద్యార్థుల్లో పోషక విలువలు పెరుగుతాయని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె. లక్ష్మణ్, ఉపాధ్యాయులు రమేశ్, అంగన్‌వాడీ టీచర్ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని అలరించిన బోధన అభ్యసన సామాగ్రి మేళా

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో భాష గణీత సామర్థ్యాల సాధనలో భాగంగా నిర్వహిస్తున్న బోధన అభ్యసన సామాగ్రి మేళా అందరి మన్ననలు పొందింది. మండలంలోని ఉపాధ్యాయులు, విద్యార్థుల స్థాయికి అనుగుణంగా తయారు చేసిన బోధన అభ్యసన



సామాగ్రిని సబ్జెక్టు వారిగా న్యాయ నిపుణులు మూల్యాంకనం చేసి ప్రతి సబ్జెక్టుకు ఐదు చొప్పున మొత్తం నాలుగు సబ్జెక్టుల నుండి 20 ఎగ్జిబిట్స్‌ను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఎంపిక కాబడిన ఎగ్జిబిట్స్ జిల్లా స్థాయిలో త్వరలో నిర్వహించే మేళాకు హజరుకావాలని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ తెలిపారు. మండల నోడల్ అధికారి వీర సమ్మయ్య మాట్లాడుతూ... ఇదే స్పూర్తితో ఉపాధ్యాయులు తరగతి గదిలో చక్కని బోధన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ నోడల్ అధికారులు ఆకుల సదానందం, నరేందర్ రావు, కాత్యాయని, రిసోర్స్ పర్సన్ సరిత, సంపత్, దేవేందర్, శ్యామ్, సమన్వయకర్త తాళ్ళ తిరుపతి, ప్రధానోపాధ్యాయలు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, విద్యార్థిని, పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్‌వి. కర్ణన్‌ను బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.



## నూతన సిఐ, ఎస్సైలకు ఘన సన్మానం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా, సబ్ ఇన్స్‌పెక్టర్‌గా ఇటీవల పదవి



బాధ్యతలు స్వీకరించిన సిఐ లక్ష్మినారాయణ, ఎస్సై శ్యామ్‌రాజ్‌లను ముస్లిం కమ్యూనిటి పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా బుధవారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈమేరకు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తామని హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమ్యూనిటి ఉపాధ్యక్షుడు షేక్ సాదక్ హుస్సేన్, ఫారుక్ ఆలీ, మహ్మద్ షకీల్, మైనార్టీ నాయకులు ఆదిల్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఐడియాలజి సెంటర్ శిక్షణా శిబిరంలో పాల్గొన్న సుజిత్‌రావు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

హైదరాబాద్‌లోని బోయినపల్లిలో నిర్వహించిన గాంధీ ఐడియాలజి సెంటర్ శిక్షణా శిబిరంలో కాంగ్రెస్ టిపిసిసి డెలిగెట్ కల్వకు ఒట్ల సుజిత్‌రావు బుధవారం పాల్గొన్నారు. ఇట్టి శిక్షణా శిబిరంలో రాష్ట్రంలో ఉన్న సమస్యలైన ధరణి, హత్ సే హత్ అభియాన్, ఎన్నికల కమీషన్ మీడియా, సోషల్ మీడియా సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి నూతన డాక్టర్‌గా వాహిని

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి నూతన డాక్టర్‌గా వాహిని బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకై ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. కాగా ఇక్కడ వైద్యునిగా విధులు నిర్వర్తించిన డా.రాకేష్ బదిలీపై పోచంపాడుకు వెళ్ళారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా నిర్మించాలి

### -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా నిర్మించాలని కోరుట్ల బ్లాక్



కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నేడు మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణా పనులకు శంఖుస్థాపన చేయడానికి రాబోతున్న మంత్రి హరీష్‌రావు ఇట్టి ఆసుపత్రిలో 100 పడక గదుల సౌకర్యం ఉండేలా నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు రాజు, పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అందె మారుతి, వెంపేట ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్‌కుమార్, యూత్ నాయకులు చైతన్య, రఘు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సౌకర్యార్థం వంద పడకల ఆసుపత్రిగా నిర్మాణం చేపట్టాలి

### -బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయడానికి వస్తున్న మంత్రి హరీష్‌రావు ఆసుపత్రి నిర్మాణాన్ని 100 పడకల ఆసుప త్రిగా నిర్మాణం చేపట్టాలని బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో గర్భిణీ స్త్రీల సౌకర్యార్థం, పలు వైద్య సదుపాయాల కొరకు పక్కల జిల్లాల్లోని ఖానాపూర్, కమ్మర్ పల్లి మండలాల నుండి వచ్చే, మండలంలోని ఆయా చుట్టూ పక్కల గ్రామాల నుండి వచ్చే పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని డిమాండ్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో మెట్‌పల్లిలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని లేని పక్షంలో పేద ప్రజల పక్షాన బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్య క్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కుదుకుల రఘు,పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం, ఆరోగ్యం లభిస్తుంది

### -బిజెపి నాయకుడు పూదరి నిశాంత్ కార్తికేయ

మల్లాపూర్ - ప్రభాతవార్త :

క్రీడలతో యువతకు మానసికోల్లాసం, ఆరోగ్యం లభిస్తుందని, బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవచ్చని బిజెపి నాయకుడు పూదరి నిశాంత్ కార్తికేయ తెలిపారు. బుధవారం మండల కేంద్రంతో పాటు రాఘవపేట గ్రామంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్న స్పోర్ట్స్ క్లబ్‌కు తన వంతు సాయంగా రూ.20వేలను బిజెపి నాయకుడు పూదరి నిశాంత్ కార్తికేయ అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమని యువత తప్పుదోవ పట్టకుండా ఈరోజుల్లో ఇలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఇట్టి కార్యక్రమం చేపట్టిన వివిరావుపేట స్పోర్ట్స్‌క్లబ్‌కు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ తన వంతు సహాయ కార్యక్రమాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నర్సింగం, సలహాదారులు దశరథంరెడ్డి, బిట్లు నరేష్, బైన ప్రశాంత్, బిజెవైఎం నాయకులు శ్రీధర్, శివ, ఆర్మూర్ రంజిత్, రాజేందర్, పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘన క్యాలెండర్ ఆవిష్కరణ

కొడిమ్యాల ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో బుధవారం రోజున మండల తహశీల్దార్ జె. స్వర్ణ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నూతన సంవత్సర 2023 క్యాలెండర్ ను ఆవిష్కరణ చేశారు, అనంతరం వివిధ



పాఠశాలలకు వెళ్ళి క్యాలెండర్‌లను ఉపాధ్యాయులకు అందజేశారు, అనంతరం తపస మండల అధ్యక్షులు ముమ్మాడి హరికృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని, స్కావెంజర్‌లను నియమించాలని, ప్రమోషన్ లు, బదిలీలు చేపట్టాలని, డిఎ బకాయిలు విడుదల చేయాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, 317 జిఒ ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ప్రభుత్వం ను కోరినారు, ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు ముమ్మాడి హరికృష్ణ ప్రసాద్, ఏనుగు ఆదిరెడ్డి, జిల్లా బాధ్యులు నాంపెల్లి మల్లేశం, వీరమళ్ళ వెంకటరమణారావు, గోనెపల్లి శ్రీనివాస్, గుడి భూపతిరెడ్డి, ఎర్రోజు మోహనాచారి, తదితరులు పాల్గొన్నారు.

## టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను కలిసిన కేంద్ర కోశాధికారి వెంకటేష్

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ, టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను ఆ యూనియన్ కేంద్ర కోశాధికారి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. టిబిజికెఎస్ కేంద్ర కోశాధికారి వెంకటేష్ తన జన్మదినం సందర్భంగా టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కలిసి బొకే అందజేశారు. కల్వకుంట్ల కవిత సమక్షంలో వెంకటేష్ తన జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెంకటేష్‌కు శాలువా కప్పి స్వీట్లు అందజేశారు.

## అంగన్వాడి సెంటర్‌లో అక్షరాభ్యాసం

కొడిమ్యాల ప్రభాత వార్త:

కొడిమ్యాల మండలంలోని హిమ్మత్‌రావుపేట్ అంగన్వాడీ సెంటర్‌లో సర్పంచ్ కృష్ణారావు ఆధ్వర్యంలో పిల్లలకు అక్షరాభ్యాసం చేసి



బాలామృతంను పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ చిన్న పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గారు గర్భిణీ స్త్రీలకు పోషిక ఆహారం అందిస్తున్నారని కెసిఆర్ న్యూట్రిషన్ కిట్‌లను కూడా త్వరలో అందించడం జరుగుతుంది అని తెలిపారు, దీని ద్వారా గర్భిణీ స్త్రీలలో రక్తహీనత తగ్గుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లతాశ్రీ, అంగన్వాడీ సిబ్బంది రాజమణి, సుశీల, వైద్యసిబ్బంది రాజశ్రీ, పద్మ మహిళలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా బిజెపి శ్రేణులు పని చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ

గోదావరిఖని, ప్రభాతవార్త:

రాష్ట్రంలో, రామగుండం నియోజక వర్గంలో గెలుపే లక్ష్యంగా బిజెపి శ్రేణులు పని చేయాలని మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ



పిలుపునిచ్చారు. బిజెపి అసెంబ్లీ నియోజక వర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ రామగుండం కార్పొరేషన్ శాఖ అధ్యక్షులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, జిల్లా ఇన్‌ఛార్జి రావుల రామనాథ్, రామగుండం నియోజక వర్గ ప్రభారి ఆరుముళ్ళ పోశం హాజరై మాట్లాడారు. సంస్థాగతంగా రామగుండం నియోజక వర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం చేపడుతున్న పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ విస్తార సురేష్, రైల్వే బోర్డు మెంబర్ క్యాతం వెంకట రమణ, నాయకులు సోమారపు లావణ్య అరుణ్‌కుమార్, దుబాసి మల్లేష్, మండల కిషన్ రెడ్డి, బల్మూరి అమరేందర్ రావు, కోదాటి ప్రవీణ్, తండగొండ నర్సయ్య, పల్లికొండ నర్సింగ్, పిడుగు క్రిష్ణ, బద్రి దేవేందర్ తదితరులున్నారు.

## తెలంగాణను దెబ్బ తీసేందుకు కేంద్రం కుట్ర

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి సంస్థకు సంబంధించిన బొగ్గు బ్లాక్‌ల వేలం ద్వారా తెలంగాణను దెబ్బ తీసేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం ఆర్జీ 1 పరిధిలోని 1ఎ గనిలో ఏర్పాటు చేసిన బొగ్గు బాయి కార్యక్రమానికి ఎమ్మెల్యే చందర్ హాజరై మాట్లాడారు. కేంద్రం అనాలోచిత నిర్ణయాలతో కార్మిక అస్థిత్వానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని అన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపతేనే సింగరేణి అస్థిత్వాన్ని కాపాడుకోగలుగుతామని అన్నారు. పార్లమెంట్‌లో వెంటనే ఎంఎంటిఆర్ 15 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బొగ్గు బ్లాకుల వేలాన్ని ఉపసంహరించుకునేంత వరకు పోరాటాలు ఆగవని హెచ్చరించారు. అనంతరం యూనియన్‌లో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, జడ్పిటిసి ఆముల నారాయణ, టిబిజికెఎస్ నాయకులు, టిఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.




## కైరి తిరుపతి గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన మిత్ర బృందం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కైరి మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్‌లో నటించి, ఆలపించిన బండెల్లి పోతుందే చెల్లెలా... సాంగ్ సక్సెస్ కావడంతో పాటు బుధవారం దమ్మిడిత్త



తీసుకో అనే రెండవ సాంగ్ విడుదల చేసిన శుభ సందర్భంగా మహార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ.... తిరుపతన్న మీరు ముందు ముందు మరెన్నో గీతాలను ఆలపించి మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షిస్తూ బొకే ఇచ్చి హార్దిక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు కోయడ మురళి, నాయకులు రెడ్డి తిరుపతి రెడ్డి, పారునంది జలపతి, వీరయ్య, సముద్రాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు, షూస్ పంపిణీ చేసిన సర్పంచ్

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీ ట్రైబల్ వెల్ఫేర్(ఎస్టీ) గురుకుల పాఠశాలలో సర్పంచ్ బైరి శ్రీవాణి చేతుల మీదుగా పిల్లలకు



స్కూల్ బ్యాగులు, షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గురుకులాల్లో పిల్లలకు ఉన్నతమైన విద్యతో పాటు నాణ్యమైన పౌష్టికాహారం అన్ని రకాల మౌళిక వసతులు కల్పించి మంచి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బైరి శ్రీవాణి రమేష్, ప్రిన్సిపాల్ శకుంతల, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీల బహుమతులు ప్రధానోత్సవం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో భాగంగా మండలంలోని రేగుంటలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సావిత్రి బాయి పూలే విశిష్ట వ్యాస రచన ఉపన్యాస పోటీలు ముదిరాజ్ యూత్ ఆధ్యక్షుడు కుందేళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించి పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు బుధవారం బహుమతులను బహుకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుందేళ్ళ నర్సయ్య, జాగృతి యూత్ జిల్లా అధ్యక్షుడు, ఆల్ యూత్ అసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గణవేని మల్లేషయాదవ్‌లు మాట్లాడుతూ స్త్రీ విద్యకు, స్త్రీల చైతన్యానికి సంఘ సంస్కరణలకు, అణగారిన వర్గాల అభివృద్ధికి సావిత్రి బాయి పూలే విశేష కృషి చేశారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు సురకంటి తిరుపతిరెడ్డి, బిజెపి ఐటి సెల్ కన్వీనర్ వెంకటేష్, స్పోర్ట్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు బందెల నరేష్, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు త్రైమాసిక పన్నులు చెల్లించండి

**- జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ చంద్రశేఖర్ గౌడ్**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** వాహనదారులు త్రైమాసిక పన్నులు చెల్లించాలని, లేని పక్షంలో తనిఖీలో పట్టుబడితే జరిమానా విధిస్తామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. బుధవారం తిమ్మాపూర్‌లోని రవాణా శాఖ కార్యాలయంలో కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జిల్లా రవాణా శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2022 - 2023 సంవత్సరానికి ప్రభుత్వం నిర్ధేశించిన ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడంతో పాటు రహదారి భద్రతను పెంపొందించేలా రవాణా శాఖ అధికారులు కృషి చేయాలని కోరారు. ఓవర్ లోడ్ తీసుకుని వెళ్ళే వాహనాలతో పాటు త్రైమాసిక పన్నులు చెల్లించాలని వాహనాలు ఫిట్‌నెస్ లేని వాహనాలపై దృష్టి సారించాలని సూచించారు. వాహనదారులకు మెరుగైన సేవలు అందించాలని, టి అప్ ఫోలియోపై అవగాహన కల్గించాలని తెలిపారు. ప్రభుత్వ భూమి లేని రవాణాశాఖ కార్యాలయాలకు సంబంధిత కలెక్టర్లను సంప్రదించి భూమి సాధించాలని,



భూమి ఉన్న కార్యాలయాలు బిల్డింగ్ కట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్స్ రంగారావు, కొండల్ రావు, ఉమా మహేశ్వర్ రావు, నాగలక్ష్మి, సిరాజుద్దీన్, మసూద్ అలీ, రజనీ దేవి, వంశీధర్, కిషోర్, చంద్ర రెడ్డి, రంజీత్, రవి కుమార్, భీంసింగ్, వెంకట రమణ, లక్ష్మి, నారాయణ, అశోక్, కరుణాకర్, దినేష్ పాల్గొన్నారు.

# యువజనోత్సవాలు ప్రతిభను ప్రదర్శించేందుకు చక్కటి వేదిక

**- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో/పెద్దపల్లి, ప్రభాతవార్త:** యువజనోత్సవాలు ప్రతిభను ప్రదర్శించేందుకు చక్కటి వేదికగా నిలుస్తాయని పెద్దపల్లి జిల్లా జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. బుధవారం స్థానిక అమర్ చందర్ కల్యాణ మండపంలో యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలలో జిల్లా స్థాయి యువజనోత్సవాలలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. యువజనోత్సవాలలో సాంస్కృతిక పోటీలను ఉదయం పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి స్వామి వివేక నందా చిత్ర పటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజల్వన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 12వ తేదీన స్వామి వివేక నంద చేసిన సేవలకు గుర్తుగావారి జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా పలు కార్యక్రమాలు చేపట్టి యువతకు క్రీడా, సాంస్కృతిక పోటీలను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో నిర్వహిస్తున్నదని, ఇందులో భాగంగానే ఈ రోజు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించుకున్నామని తెలిపారు. పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి మాట్లాడుతూ పిల్లలు శారీరకంగా, మానసికంగా



ఎదిగేందుకు వీలుగా క్రీడలను ప్రోత్సహించేందుకు గ్రామ స్థాయిలో, పట్టణాలలో తెలంగాణ ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిందని, వీటిని వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ప్రభుత్వం కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అదేవిధంగా జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వై.తిరుపతి రావు కూడా ప్రసంగించారు. అనంతరం జానపద నృత్య, గేయ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సిసి నర్సయ్య, కార్యక్రమ వ్యాఖ్యాతగా, న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు అనురాధ, సీతాభాయి, కూచిపూడి డ్యాన్స్ టీచర్ ఎం.అనూష వ్యవహరించగా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జిల్లా యువజన, క్రీడల అధికారి వై.తిరుపతి రావు, డిఇవో మాధవి, బిసి సంక్షేమ శాఖ అధికారి రంగారావు, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన తదితరులున్నారు.

# కంకర తేలి.. ప్రమాదకరంగా మారిన రహదారి

**- ఆరేళ్లుగా రోడ్డు లేక అవస్థలు - ధాన్యం తీసుకునే సమయంలో ఇబ్బందులు**
**- తారు రోడ్డు మంజూరు చేయాలంటున్న స్థానికులు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** ధాన్యం నిల్వ చేసేందుకు నిర్మాణం చేసిన గోదాముకు రోడ్డు లేక అవస్థలు పడుతున్నారు. ఆరేళ్ల కిందట గోదాము నిర్మాణం చేపట్టినప్పటికి తారు రోడ్డు లేకపోవడంతో ధాన్యం తీసుకపోయే సమయంలో వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నారు. గుట్ట పైనా నిర్మాణం చేయడంతో గోదాము వేళ్లెందుకు ద్విచక్రవాహనాలు సైతం ప్రమాదాలకు గుర్రైనా సంఘటనలు ఉన్నాయి. గోదాము వరకు తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలనీ స్థానికులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకపోయిన ఫలితం లేకుండా పోయింది. కోనరావుపేట మండల కేంద్రంలో గోదాముకు వెళ్లె దారి కంకర తేలి ప్రమాదకరంగా మారింది. ఆరేళ్లుగా రోడ్డు లేకపోవడంతో స్థానికులు ఆటుగా వెళ్లెందుకు ఇబ్బందులు పడ్డారు. దీంతో స్థానిక సర్పంచ్ పోకల రేఖ గోదాము రోడ్డు పోసేందుకు నిధులు కావాలిని ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు దృష్టికి తీసుకవెళ్లడంతో మట్టి రోడ్డు నిర్మాణానికి వెంటనే రూ.50 లక్షల నిధులు మంజూరు చేయించారు. వానల ఉధృతికి ఆ మట్టి రోడ్డు కాస్త కొట్టుకపోయి, కంకర తేలింది. ఈ రోడ్డు వెంట గోదాముతో పాటు దాని పక్కనే 8 ఎకరాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సైతం ఉంది. అక్కడికి ధాన్యం తీసుకపోయేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు





ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పశువైద్యాశాలకు దారి ఉండగా, పూర్తిగా కంకర తేలడంతో స్థానికులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. నాబార్డు నిధులు రూ.3 కోట్లతో గోదాం నిర్మించిన అధికారులు అక్కడికి వెళ్లెందుకు మాత్రం లక్షలు వెచ్చించి, తారు రోడ్డు వేయించలేకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, బస్టాండ్ ప్రాంతం నుంచి గోదాము దగ్గర నుంచి పశువైద్యశాల వరకు తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.



**రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లుతాం..**
**పోకల రేఖ, సర్పంచ్ కోనరావుపేట**

నిత్యం ఈ దారి వెంట వాహనాలు రద్దీ ఎక్కువగానే ఉంటుంది. తాము పదవి బాధ్యతలు చెపట్టిన వెంటనే బస్టాండ్ ప్రాంతం నుంచి హైస్కూల్,గోదాం నుంచి పశువైద్యశాల వరకు 50 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి పంచాయతీ పాలకవర్గం తీర్మాణం చేశాం. దానికి ఎమ్మెల్యే రమేష్‌బాబు దృష్టికి తీసుకవెళ్లడంతో రూ.50 లక్షల నిధులు మంజూరు చేశారు. ఇప్పుడు ఆ రోడ్డు పూర్తిగా కంకర తెలి ఇబ్బందిగా మారింది. తారు రోడ్డు వేసేలా ఎమ్మెల్యే రమేష్‌బాబు,జడ్పీ చైర్మన్ అరుణ దృష్టికి తీసుకవెళ్లి, నిధుల మంజూరికి కృషి చేస్తా.

# డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులో రసబస

**- రిజర్వేషన్ పద్దతి సక్రమంగా పాటించడం లేదని లబ్దిదారులు ఆగ్రహం**
**- లబ్దిదారులకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం**
**- రోడ్డుపై 3 గంటలు ధర్నా చేసిన డబుల్ బెడ్‌రూం అధికారులు**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం అందజేయడానికి జగిత్యాల పట్టణంలోని నూకపల్లి వద్ద 4520 డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మిస్తుండగా అందులో 2250 పూర్తి అయినాయి.కాగా బుధవారం పట్టణంలోని పాత బస్టాండ్ గ్రౌండ్‌లో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులకు ఇంటి నంబర్ కేటాయించడానికి రిజర్వేషన్ ఆధారంగా డ్రా తీశారు.మొదట మైనార్టీ వర్గానికి 12 శాతం కేటాయించగా డ్రా తీసి 300 ఇండ్లు కేటాయించారు.మిగితా వారు మాకు ఇల్లు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆర్వీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.దీంతో ఇతర వర్గాల లబ్ధిదారుల డ్రా ఎమ్మార్వో వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.దీంతో కోపోద్రిక్తులైన లబ్ధిదారులు ఉదయం నుండి డ్రా కోసం పడిగాపులు కాస్తున్నామని,డ్రా నిర్వహించకుండా వాయిదా వేయడం ఏమిటని ప్రశ్నిస్తూ,పాత బస్టాండ్ వద్ద ఆందోళన చేశారు.విషయం తెలుసుకున్న బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ ముదిగంటి రవీంధర్‌రెడ్డి పాత బస్టాండ్ చేరుకొని ధర్నా నిర్వహిస్తున్న లబ్ధిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్నవారికి సంఘీభావం తెలిపారు.అర్హులైన నిజమైన పేదవారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలన్నారు. అధికారులు నాయకులు ఒక్క వర్గానికి కొమ్ముకాస్తున్నట్లు వ్యవహరిస్తున్నారని డబుల్ బెడ్‌రూం ఇంటినెంబర్ కేటాయింపు ఎలాంటి అవకతవకలు జరగకుండా లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు.రెండు గంటలు ధర్నా చేయడంతో రాకపోకలు నిలిచిపోయాయి.డీఎస్పీ ప్రకాష్ ధర్నా ప్రాంతం చేరుకొని లబ్ధిదారులకు మద్దతు తెలుపుతున్న రవీంధర్‌రెడ్డిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.పోలీసులు లబ్ధిదారులను సముదాయించి, అధికారులను సంప్రదించి ధర్నా విరమింప చేయించారు.

**ఈనెల 8 వరకు డబుల్ బెడ్‌రూంలకై ధరఖాస్తులు....** ఆసక్తి గలవారు డబుల్ బెడ్ రూం ఇండ్లకై ఈ నెల 8 వరకు మీ సేవా కేంద్రంలో ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చుని,పేపర్‌లను తహశీల్ కార్యాలయంలో సమర్పించాలని అర్బన్ తహశీల్దారు అరీఫోద్దిన్ పేర్కొన్నారు.

# పేదల ఆత్మబంధువు మంత్రి కొప్పుల ఈశ్వర్

**- మరోసారి తమ ఉదారతను చాటుకున్న మంత్రి కొప్పుల**
**- దహన సంస్కారాలకు రూ.10 వేల ఆర్థిక సాయం**

**వెల్గటూర్,ప్రభాతవార్త:** రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మరోసారి తమ ఉదారతను చాటుకున్నారు.ధర్మపురి నియోజకవర్గంలోని ప్రజలకు అపత్కార, విపత్కర పరిస్థితుల్లో వెన్నంటే ఉంటూ ఆదుకుంటాడనే దాయర్ద హృదయుడిగా పేరు గడించిన ఆయన తమ సేవాభావంతో తాను ఎల్లప్పుడూ పేద ప్రజల ఆత్మబంధువుగా మరోమారు గుర్తు చేశారు. ఎండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన కుదురుపాక మల్లేష్ (43) సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ కంది లావణ్య-విష్ణు మంత్రికి తెలిపారు. స్పందించిన ఆయన తక్షణ సాయంగా దహన ఖర్చులకు 10 వేల రూపాయలను మండల బిఆర్ఎస్ పార్టీ నేతల చేతుల మీదుగా మల్లేషం కుటుంబానికి అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్. కాగా మృతుడు మల్లేషం 10 సంవత్సరాల క్రితం నుంచి జీవనోపాధికై పెయింటర్‌గా కొనసాగుతూ తమ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో పెయింటింగ్ వేస్తూ ప్రమాదవశాత్తు భవనంపై నుంచి పడి వెన్నుపూస విరగడంతో విల్ చైర్‌కి పరిమితమయ్యాడు. నియోజకవర్గాన్ని తమ కంటికి రెప్పలా కాపాడుతూ నిత్యం వెన్నంటే ఉంటున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మృతుని కుటుంబ సభ్యులు, మండల ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సర్పంచ్ కంది లావణ్యవిష్ణు, వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,మండల పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్, మహేంధర్‌రెడ్డి, కోడి గంగయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు, మ్యాకాల అంజయ్య, మ్యాకాల రాజేశం, అనిల్,నిమ్మ రాము, మద్రాసు తిరుపతి, మ్యాకాల మల్లేషం, తాళ్లపల్లి మల్లేషం, మ్యాకాల భీమయ్య పాల్గొన్నారు.



# యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి

- లక్ష్యాలను రక్షణతో అధిగమించాలి-జీయం టీవిరావు

**రామగిరి, జనవరి04, ప్రభాతవార్త:** యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ, సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను రక్షణతో చేరుకోవాలని ఆర్జీ3 జనరల్ మేనేజర్ తన్నీరు వెంకటేశ్వరరావు (టీవిరావు) బుధవారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి2లో రెండు నూతన యంత్రాలు క్రేన్, (ఎస్కాట్), మొబైల్ సర్వీస్ వ్యాన్‌ను గని పిఓ మచ్చగిరి నరేందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్బంగా జీయం మాట్లాడుతూ 12టన్నుల సామర్థ్యం గల క్రేన్ (ఎస్కాట్) రూ.22లక్షల విలువ ఉంటుందని, అలాగే మొబైల్ సర్వీస్ వ్యాన్‌ను రూ.36లక్షలు ఉంటుందన్నారు. ఈ రెండు యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ, సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను యంత్రాలో వినియోగం క్రమంలో రక్షణతో చేరుకోవాలని అంకాక్షించారు. అదే విధంగా ఈనూతన యంత్రాల కొనుగోలుకు అనుమతులతో పాటు నిధులు మంజూరు చేయ్యడంకు కృషి చేసిన డైరెక్టర్లుకు, అదే విధంగా సంస్థ సీఎండీకి జీయంతో పాటు సంబంధిత అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.




ఈకార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య, ఏరియా ఇంజనీరు పి.ఎలీషా, ఏరియా రక్షణ అధికారి జిహెచ్. వెంకటరమణ, సివిల్ ఎస్ఈ పద్మరాజు, ప్రాజేక్టు పిఈ నాగరాజు, ఇంచార్జీ మేనేజర్ నారాయణ, ఎస్ఈఎస్ ప్రవీణ్‌కుమార్, టీబీజీకేఎస్ నాయకులు దేవ శ్రీనివాస్, పర్శ బక్కయ్య, రవి శంకర్, ఉద్యోగులు తదితరులున్నారు.

# ఉపాధ్యాయుల మేళా.. అందరి నోట భలా..

- కోనరావుపేటలో అకట్టుకున్న టీఎల్ఎం మేళా
- విద్యార్థులకు నూతన బోధన పద్దతులు - అసక్తిగా తిలకించిన విద్యార్థులు
- మరింతా ఉత్సహం పెంచిందంటున్న ఉపాధ్యాయులు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** నిత్య విద్యార్థి అయినప్పుడే ఉపాధ్యాయులు విద్యార్థులు నాణ్యమైనా విద్యను అందించగలరు. అదే పంథాలో ప్రభుత్వ ఉపాధ్యాయులు పని తీరు కనబడుతుంది. విద్యార్థులకు సులువుగా అర్థమైయ్యే దారులను నిత్యం ఉపాధ్యాయులు అన్వేషిస్తున్నారు. అందులో భాగంగా ప్రతి సబ్జెక్ట్ ఉపాధ్యాయుడు పాఠాలు బోధించేందుకు నూతన పద్దతులకు శ్రీకారం చుడుతున్నారు. ప్రతి సబ్జెక్ట్‌లోని పాఠం బోధించేందుకు ప్రాక్టికల్స్ రూపంలో విద్యా బోధన సాగిస్తున్నారు. దానికి క్లాస్ రూంలో విద్యార్థులకు అర్థమయ్యేలా వివిధ కళారూపాలను తయారు చేసి, వాటిని ప్రతి విద్యార్థికి అర్థమయ్యేలా పాఠాలు బోధిస్తున్నారు. దానిని ఒకే చోట ఏర్పాటు చేసి, ఒక ఎగ్జిబిషన్ మాదిరిగా ఏర్పాటు చేసి, విద్యార్థులు చూసేందుకు రెండు రోజుల పాటు ప్రదర్శన కార్యక్రమం టీఎల్ఎంను చేపట్టారు. కోనరావుపేట మండలం కేంద్రంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో రెండు రోజుల పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు టీచర్ లర్నింగ్ మెటిరియల్‌ను తయారు చేసి స్టాల్‌లను ఏర్పాటు చేశారు. అన్ని పాఠశాలల గదుల్లో ఏర్పాటు చేసిన స్టాల్‌లు రెండో రోజు కూడా విశేషంగా అకట్టుకుంది. ఉపాధ్యాయులు నాలుగు నెలలుగా తయారు చేసిన వివిధ రూపాలను ఒకే చోటు ప్రదర్శించడం విద్యార్థులను, చూపరులను అకట్టుంది. ఉపాధ్యాయులు తయారు చేసిన సబ్జెక్ట్‌లకు



సంబంధించిన వివిధ రూపాలను తయారు చేయడమే కాకుండ సలుభతరంగా వాటిని విద్యార్థులకు ఎలా బోధిస్తారని, వాటి పద్ధతులను వివరించారు. ఇలా ప్రతి చిన్ని విషయం కూడా విద్యార్థులు అర్థమయ్యేరీతిలో తయారు చేశారు. ఈమేళాను అద్భుతంగా తయారు చేసిన రకరకాల పద్దతులను గుర్తించి, వాటిని ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను సైతం కేటాయించారు.వాటిని మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి వరకు వీటిని ఎంపీక చేస్తారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలు,ఉపాధ్యాయుల పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలుబెట్టుకునేందుకు ఈ మేళా దొహదపడుతుంది.ఈ మేళా పూర్తిగా విజయవంతం కావడంతో ఉపాధ్యాయుల్లో మరింతా రెట్టింపుతో విద్యాబోధన చేసేందుకు సిద్ధపడినట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు.







# సీసీ కెమెరాల ఏర్పాటులో తెలంగాణ ముందంజ

**సుల్తానాబాద్, ప్రభాతవార్త :** సీసీ కెమెరాలు ఏర్పాటులో తెలంగాణ ముందంజలో ఉందని రామగుండం సీపీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మండల పరిథిలోని చిన్నకల్వల నుండి దుబ్బపల్లి వరకు 18కిలోమీటర్లు దూరం రాజీవ్ రహదారిపై 29సీసీ మెకెరాలు ఏర్పాటు, డివైడర్ కటింగ్ ల వద్ద హైమాస్ లైట్లు ప్రజల రక్షణ నిమిత్తం ప్రమాదాలు జరగకుండా 09హైవోల్టేజీ లైట్స్ ఏర్పాటు చేశారు. నేను సైతం, కమ్యునిటీ పోలీసింగ్ లో భాగంగా మున్సిపాలిటీ పరిథిలో ప్రజల సహకారం తో 52సీసీ కెమెరాలను మొత్తం 81సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని సీపీ అన్నారు.ఈ సందర్భంగా రామగుండం సీపీ మాట్లాడుతూ రాజీవ్‌రహదారి పై, సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిథి లో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించి ప్రజలను, కాలనీ వాసులను అభినందించారు. కెమెరాలు రాత్రింబవళ్లు 24గంటలు ప్రజలకు రక్షణ గా నిలుస్తాయని అన్నారు. సీసీ కెమెరాలు నేర నియంత్రణలో





ఎంతో ముఖ్య పాత్ర వహిస్తాయన్నారు. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి దొంగతనాలకు నేరాలకు పాల్పడే వారిని ప్రస్తుత పరిస్థితుల్లో సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతంలో నేరాలు, దొంగతనాలు చేయడానికి నేరస్తులు భయపడుతున్నారని తెలిపారు. సీసీ కెమెరాల వలస మనిషి నడవడికలో క్రమశిక్షణ తో కూడిన మార్పు వస్తుంది అని ఎవరితో అయినా అసభ్యకరంగా ప్రవర్తించడానికి, నేరం చేయడానికి ఆలోచించి తప్పు చేయాలనే ఆలోచనమాని మంచిగా మారుతారని అన్నారు. కెమెరాల ఏర్పాటుతో పాటు వాటి పనితీరును ఏప్పటికప్పుడూ పర్యవేక్షించేందుకు పోలీసు స్టేషన్ లో కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ రూపేష్, ఏసీపీ సారంగపాణి, సుల్తానాబాద్ సీఐ ఇంద్రసేనారెడ్డి, పెద్దపల్లి సీఐ ప్రదీప్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఏఎస్సై ఉపేందర్, వినీత, అశోక్‌రెడ్డి, పొత్కపల్లి ఎస్సై మహేందర్, జూపల్లి వెంకటకృష్ణ, ఎస్సైలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వార్తకు స్పందన

# తవ్విన ప్రాంతంలో మట్టితో చదును చేయించిన అధికారులు

- రెవెన్యూ అధీనంలో కాలువభూమిని తవ్విన జెసిబి





**మంథని - ప్రభాతవార్త:** మంథని మండలంలోని మల్లేపల్లి గ్రామ శివారులో కన్నాల ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న సీతారాముల మాటుకాలువ మట్టిని అక్రమంగా గత రెండు రోజుల నుండి మంథనికి చెందిన రియల్‌ఎస్టేట్ వ్యాపారులు జెసిబిలు ట్రాక్టర్లు ఉపయోగించి మట్టిని తరలిస్తున్న వార్త కథనానికి స్పందించిన రెవెన్యూ అదికారులు బుధవారం కాలువ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్బంగా తాహసీల్దార్ బండి ప్రకాశ్ కాలువ గట్టును తవ్విన జెసిబిని తీసుకవచ్చి తవ్విన ప్రాంతాన్ని తిరిగి మట్టితో చదును చేయించారు. అనంతరం జెసిబిని తీసుకవచ్చి తాహసీల్దార్ కార్యాలయంలో ఉంచారు. కన్నాల ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న కాలువ గట్టును అక్రమంగా తవ్విన వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మల్లెపల్లి గ్రామ రైతులు కోరుతున్నారు.

# ఎజిపి మేడ చక్రపాణికి అదనపు బాధ్యతలు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ కోర్డు ఎజిపి మేడ చక్రపాణికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అదనపు బాధ్యతలను అప్పగించారు. గోదావరిఖని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ కోర్టుతోపాటు గోదావరిఖని మొదటి అదనపు జూనియర్ సివిల్ కోర్టు, రెండవ అదనపు జూనియర్ సివిల్ కోర్టు, సీనియర్ సివిల్ కోర్టులకు ఇన్‌ఛార్జి ఎజిపిగా నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నేటి నుంచి మూడు జూనియర్ సివిల్ కోర్టులతోపాటు సీనియర్ సివిల్ కోర్టులతో ప్రభుత్వం తరుపున కేసులను ఎజిపి మేడచక్రపాణి వాధించనున్నారు. ఈ నియామకం పట్ల గోదావరిఖని బార్ అసోసియేషన్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

# సాటా సేవలు అభినందనీయం

- బాధిత కుటుంబానికి చెక్కు అందజేసిన జిల్లా కలెక్టర్ జి.రవి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎడారులలో కష్టాలు అసంఖ్యాకం, కానీ కన్నీరును తుడిచే వారు మాత్రం స్వల్పం.ఉపాధి కొరకు సౌదీ అరేబియాకు వెళ్లి అకాల మృత్యువాతకు గురైన మేడిపల్లి మండలం గోవిందారం గ్రామానికి చెందిన మెగిళ్ల శ్రీనివాస్ కుటుంబానికి సౌదీ అరేబియాలోని తెలుగు ప్రవాసీ సంఘమైన సాటా (సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్) సభ్యులు అండగా నిలిచారు.ఈ మేరకు మృతుడు మోగిళ్ల శ్రీనివాస్,కుటుంబ సభ్యులు భాగ్య,ప్రియాంక, బుచ్చమ్మ,జిల్లా కలెక్టర్ జి.రవి చేతుల మీదుగా 2.50 లక్షల రూపాయాల విలువగల చెక్కును ఆర్థిక సహాయాన్ని సాటా ప్రతినిధులు బుధవారం జగిత్యాల కలెక్టరేట్ కార్యాలయంలో అందించారు. మృతదేహాన్ని స్వదేశానికి పంపించడానికి సహకరించడంతో పాటు మృతుని కుటుంబ పరిస్థితిపై చలించిన సౌదీ అరేబియాలో సాటా ప్రతినిధులు మహేష్, పి.ముజ్జమీల్ శేఖ్,మల్లేషన్‌ల ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి,ఈ మొత్తాన్ని జిల్లా కలెక్టర్ ద్వారా అందించారు. సౌదీ అరేబియాలో కులమత,ప్రాంతాలకు అతీతంగా సాటా తెలుగు వారి కొరకు పని చేస్తుందని, సాటా ప్రతినిధులు మహేష్, పి.ముజ్జమ్మీల్ శేఖ్, మల్లేషం,తేజ,వర ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన కృత్యాధార బోధన

### - మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు

చందుర్తి, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన కృత్యాదార బోధన లభిస్తుందని మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రుద్రంగి, చందుర్తి రెండు మండలాల ఉపాధ్యాయులతో తయారు చేయబడిన విద్యార్థుల బోధనాభ్యాస కృత్యాల సామాగ్రి ప్రదర్శన మేళాను బుధవారం మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు సందర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు మాట్లాడుతూ ఉపాధ్యాయులచే తయారు చేయబడిన బోధన అభ్యసన సామాగ్రి ద్వారా మెరుగైన బోధన జరుగుతుందని, విద్యార్థుల సమగ్ర మూర్తిమత్వ వికాసానికి, కృత్యాదాన బోధనకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల ప్రగతికి కృత్యాదారణ బోధన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. కృత్యాధార బోధనతో విద్యార్థులు ప్రత్యక్ష అవగాహనతో, అభ్యసనలో పూర్తి పురోగతి సాధిస్తారని, నాణ్యమైన బోధన ప్రభుత్వ పాఠశాలలో లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పన, మధ్యాహ్న భోజనం ద్వారా పౌష్టికాహార లభ్యత, రాగి జావా పంపిణీ ద్వారా బలవర్ధకమైన ఆహారం, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత ఏకరూప దుస్తులు, శుభ్రమైన తాగునీటి వసతి ద్వారా ప్రభుత్వం కల్పించే అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోయినపల్లి తిరుపతి, గుర్రం మల్లారెడ్డి, ప్రతాప నవీన్, అంబటి శంకర్, సిఆర్పీలు వినయ్, దేవరాజు, ఉమ, శ్రీవాణి, వికృతి లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### - జడ్పిటిసి మంజుల, ఎంపీపీ మానస

### - టిఎల్ఎం మండల స్థాయి మేళాలలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

తంగళపల్లి, ప్రభాతవార్త : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జడ్పిటిసి పూర్మాని మంజుల, ఎంపీపీ పడగల మానసలు అన్నారు. ఈ మేరకు తంగళపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన టిఎల్ఎం మేళాలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు సులువైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ మేళాలో ఉపాధ్యాయులు చేసిన ప్రాక్టికల్స్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులకు తొలిమెట్టు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు చాలా కష్టపడి టిఎల్ఎంలు తయారు చేయడం జరిగిందని, ఇది రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పూర్మాని మంజుల, ఎంపిపి పడగల మానస, ఎంఈవో దూస రఘుపతి, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, పద్మనగర్ సర్పంచ్ పోచయ్య, ఎస్ఎంసి చైర్మన్ కందుకూరి రామగౌడ్, మండల నోడల్ ఆఫీసర్ దూస గోవర్ధన్, స్కూల్ కాంప్లెక్స్ మోడల్ ఆఫీసర్స్ ఉపారాణి, రఘుపతిరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.




## టిపిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జడ్పిటిసి మంజుల, ఎంపీపీ మానస

తంగళపల్లి, ప్రభాతవార్త : తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ తంగళపల్లి మండల క్యాలెండర్‌ను తంగళపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ పడిగెల మానస, జడ్పీటీసీ పూర్మాని మంజుల చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యారంగ అభివృద్ధి కోసం కృషిచేయాలని కోరారు. టిపిటిఎఫ్ సభ్యులు విద్యార్థులకు విద్యనందిస్తూ, నిరంతరం విద్యార్థుల శ్రేయస్సు కోసం పాటుపడతారని అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దోర్నాల భూపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పురం వాసుదేవరావు, మండల అధ్యక్షుడు బండి ఉపేందర్, హెచ్ఎంలు అనురాధ, ఉషారాణి, రెడ్ క్రాస్ అధ్యక్షులు గుడ్ల రవి, నాయకులు మైలారం తిరుపతి, సదానందం, రమాదేవి, అంజయ్య, రవీందర్‌రెడ్డి, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## పదిహేను రోజులుగా తెరుచుకోని పోస్ట్ ఆఫీస్

### - ఇబ్బందిపడుతున్న గ్రామ ప్రజలు

### - పట్టించుకోని అధికారులు

చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో బ్రాంచ్ పోస్ట్ ఆఫీసు 15 రోజులుగా తెరుచుకోకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా పనిచేసిన సాయి కిరణ్ అనే ఉద్యోగికి సింగరేణిలో ఉద్యోగం రావడంతో పాటు అనారోగ్య సమస్యలు ఉండగా బిపిఎం ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఉన్నతాధికారులు మరొకరికి బాధ్యతలు ఇవ్వకపోవడంతో 15 రోజుల నుంచి పోస్టాఫీస్ కార్యకలాపాలు నిలిచిపోయాయి. ముఖ్యంగా నిరుద్యోగుల కాల్ లెటర్లు, పాస్‌పోర్టులు ఇతర లెటర్లు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోస్టాఫీస్ ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతోనే ఈ సమస్య ఉత్పన్నమైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. 15 రోజుల నుండి పోస్టాఫీస్ కార్యకలాపాలు నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యమైన లెటర్ల కోసం సబ్ పోస్టాఫీసు మర్రిపల్లికి వెళ్తున్నారు. ఇప్పటికైనా బండపల్లి బ్రాంచి పోస్టాఫీస్‌కు బిపిఎంను నియమించాలని ఎంపిటిసి గడ్డం రణధీర్‌రెడ్డి కోరుతున్నారు.



## డాక్టర్ సురేంద్రబాబును సత్కరించిన నాయకులు

### - నిరుపేదలకు అండగా డాక్టర్ సురేంద్రబాబు

ముస్తాబాద్, ప్రభాతవార్త : సిరిసిల్ల పట్టణంలోని అమృత పిల్లల దవాఖాన వైద్యులు డాక్టర్ సురేంద్రబాబు వైద్య వృత్తిలో కొనసాగుతూ వైద్యో నారాయణో హరిః అన్న



పదాన్ని నిజం చేస్తూ పేద ప్రజలకు ఆపన్న హస్తాన్ని అందిస్తున్నారని ఈక్రమంలో మద్దిమల్ల గ్రామానికి చెందిన గంటజ్యోతి కూతురుకు శస్త్ర చికిత్స అవసరం పడడంతో డాక్టర్ సురేంద్రబాబును సంప్రదించగా తన స్వంత ఖర్చుతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో శస్త్ర చికిత్స చేయించి మానవత్వాన్ని చాటుకున్నారని నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని తుర్కపల్లె బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు నగునూరి చందు అన్నారు. ఇలాంటి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్‌ను సత్కరించే అవకాశం రావడం మా అదృష్టంగా భావిస్తున్నామని డాక్టర్ సురేంద్రబాబును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కుంబాల మల్లారెడ్డి, మంత్రి రఘు, పొన్నాల పద్మారెడ్డి, దాసరి విశ్వనాథం, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ రూరల్ మండలంలో ఇటీవల మరణించిన పలువురు వ్యక్తుల కుటుంబ సభ్యులను వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్



ఏనుగు మనోహర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. మర్రిపెల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ తల్లి వీరవ్వ, మల్లారం గ్రామానికి చెందిన మాజీ ఏఎంసి డైరెక్టర్ కనపర్తి అంజయ్య తల్లి లక్ష్మి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే వేములవాడ పట్టణంలో అనారోగ్యంతో మరణించిన ఆలయ ఉద్యోగి అయిల్నేని వేణుగోపాల్‌రావు భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్ కట్కం మల్లేశం, డైరెక్టర్ దేవరాజు, కమలాకర్ తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో రాజన్న ఆలయ ఉద్యోగి మృతి

వేములవాడ, ప్రభాతవార్త : మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు ఐల్నేని సుధాకర్‌రావు కుమారుడు, రాజన్న ఆలయ అనుబంధ ఆలయం నాంపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఉద్యోగి వేణుగోపాల్‌రావు(48) బుధవారం అనారోగ్యంతో మృతిచెందారు. గత మూడు రోజుల క్రితం అయ్యప్పస్వామి దీక్ష తీసుకున్న వేణుగోపాలరావు అకస్మాత్తుగా అనారోగ్యానికి గురికాగా కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వేణుగోపాల్ నాంపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

# మడిపల్లిలో అమెరికా వైద్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**-- 215 మంది రోగులకు ఉచిత వైద్య సేవలు నిర్వహించి మందుల పంపిణీ**

**-- పుట్టిన ఊరు మీద మమకారంతో ఉచిత వైద్యసేవలు**

**-- అమెరికా డాక్టర్ నేరెళ్ళ దామోదర్**

జమ్మికుంట రూరల్, (ప్రభాత వార్త):

పుట్టిన ఊరు మీద మమకారంతో వైద్య వృత్తిలో ఉన్న నేను వైద్య పరంగా గ్రామప్రజలకు తన వంతు సేవ చేయాలనే దృక్పథంతో ఉచిత వైద్యసేవలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు అమెరికా డాక్టర్ నేరెళ్ళ దామోదర్ అన్నారు. బుధవారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో అమెరికా వైద్య బృందం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో బుధవారం భారత దేశ మూలానికి చెందిన అమెరికా వైద్యులు సంఘం గ్రామీణ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంలో భాగంగా భారతదేశంలో గ్రామ దత్తత పథకం కింద టెలిక్లినిక్ సంస్థ 75 గ్రామాలకు ఉచిత వైద్య సేవలు అందించాలని లక్ష్యం పెట్టుకుందని తెలిపారు. అందులో భాగంగా 61వ గ్రామంగా మడిపల్లి గ్రామం ఎంపికైందని ఆయన తెలిపారు. మడిపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అమెరికా వైద్యుల బృందంచే 215 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అమెరికా డాక్టర్ నేరెళ్ళ దామోదర్ తల్లిదండ్రులు స్వర్గీయ నేరెళ్ళ రాధమ్మ - రామస్వామి జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో మధుమేహం, రక్తపోటు, కొలెస్ట్రాల్, మూత్రపిండాల సమస్యలు, రక్తహీనత, ఊబకాయం, ఆక్సిజన్ కొరత, హెచ్‌బి ఎ1సి, బిపి, సిబిసి, లిపిడ్ ప్రొఫైల్, క్రియాటినిన్, పల్స్ ఆక్సిమెట్రి, ఎత్తు, బరువు, ఆర్థోపెటిక్ అనేక ఆరోగ్య సంరక్షణ పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలు సేకరించి హైదరాబాద్ ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహించి 10 రోజులకు రిపోర్టులు వస్తాయని రిపోర్టుల ఆధారంగా డాక్టర్ వైద్య సూచనలు ఇస్తారని తెలిపారు. రిపోర్టుల ఆధారంగా రోగులకు వైద్యం ఫాలో అప్ చేస్తామని అన్నారు. మళ్ళీ ఆరు నెలల లోపు రెండవ ఫేస్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఊరి పైన ఉన్న మమకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన డాక్టర్ దామోదర్‌ను టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు, పాలకవర్గ సభ్యులు డాక్టర్ దామోదర్, డాక్టర్ విజయ భాస్కర్‌లకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, మాజీ ఎంపిపి నేరెళ్ల రాజమల్లు గౌడ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి నేరెళ్ళ వసుంధర వెంకన్న, అమెరికా వైద్యులు దామోదర్ ఎండి, డాక్టర్ విజయ భాస్కర్ ఆర్థోపెటిక్, శ్రీనివాస్ గ్లోబల్ టెలి క్లినిక్, డైరెక్టర్ గనుకుల లక్ష్మారెడ్డి, వైద్య సిబ్బంది శ్రీనివాస్, శాంతి కుమార్, కళ్యాణ్, హరీష్, సాగర్, శశి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీని గద్దె దించాలి

**-- ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు**

జమ్మికుంట, (ప్రభాత వార్త):

ప్రజా వ్యతిరేక టిఆర్ఎస్ పార్టీని గద్దె దించాలని ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు అన్నారు. బిజెపి ఎస్సి మోర్చా జమ్మికుంట పట్టణ అధ్యక్షులు శనిగరపు రవి ఆధ్వర్యంలో మండల



కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... దళిత ముఖ్యమంత్రి అని, దళితులకు మూడు ఎకరాల భూమి అని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లని ఇంటికోక ఉద్యోగం అని గద్దెనెక్కిన కేసీఆర్ దళితులను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, దానికి ఎస్సి మోర్చా నాయకులు, కార్యకర్తలు కంకణ బద్దులు కావాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దళిత బంధు ఇవ్వాలని, మూడు ఎకరాల భూమి ఇవ్వాలని, ఎస్సి కార్పొరేషన్ నిధులు మంజూరు చేయాలని ఎస్సి మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 9న ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు కరీంనగర్ కలెక్టరేట్ వద్ద జరగనున్న నిరసన కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా జిల్లా కార్యదర్శి ఠాకూర్ రాజేష్, బిజెపి జమ్మికుంట పట్టణ కార్యదర్శి ఠాకూర్ రాకేష్, ఎస్సి మోర్చా జమ్మికుంట పట్టణ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శ్రీనివాస్, చిలువేరు శ్యామ్, మైసా ప్రభుదాస్, విజయ్, మైస మణికంట, నాయకులు, పాల్గొన్నారు.

# మానేరు నీటిని విడుదల చేయాలి

**-- కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఊరడి శివారెడ్డి**

తిమ్మాపూర్, (ప్రభాత వార్త):

రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో మెట్ట ప్రాంతాల వ్యవసాయంకు సంబంధించిన పంటలకు మానేరు నీటిని వెంటనే విడుదల చేయాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఊరడి శివారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బిజెపి కిసాన్ మోర్చా మండల కార్యవర్గ సమావేశం నల్లగొండ గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన శివారెడ్డి మాట్లాడుతూ.... రైతులందరూ ధరణి పోర్టర్ వల్ల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలకు, ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఫసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణ రైతులకు అమలు చేయాలని కోరారు. అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని నీటి మూటలుగా మిగిలిపోతున్నాయని ఆరోపించారు. వ్యవసాయ పనులకు సంబంధించి పగటి పూట పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈసీ మెంబర్‌లు తమ్మిశెట్టి మల్లయ్య, బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వెంకట రమణా రెడ్డి, బోనాల మోహన్, మండల అధ్యక్షులు కంది రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రాగుల మల్లారెడ్డి, జిల్లా ఈసీ సభ్యులు పాశం రాఘవ రెడ్డి, కందుకూరి ఈశ్వరాచారి, ఓబిసి మోర్చా జిల్లా అధికార ప్రతినిధి తాళ్ళపల్లి రాజు గౌడ్, పాశం సంపత్, కీసర సంపత్, బూరుగు శ్రీనివాస్ రెడ్డి, నర్సయ్య, సాగర్, శ్రీనివాస్, దిలీప్, ఐల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు

జమ్మికుంట రూరల్, (ప్రభాత వార్త):

జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన ఆరెల్లి ఐలయ్య (55) అనే గీత కార్మికుడు తాటి చెట్టుపై నుండి పడి గాయాల పాలైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన ఆరెల్లి ఐలయ్య వృత్తి రీత్యా గీత కార్మికుడు కాగా ఎప్పటిలాగే కల్లు గీయడానికి సోమవారం తాడిచెట్టు ఎక్కిద్ది గుతు ఒడగా మోకు ఊడిపోవడంతో కింద పడగా గాయాలైనట్లు తెలిపారు. సమాచారం అందుకున్న బాధితుడి కొడుకు ఆరెల్లి వెంకటేష్ వెంటనే జమ్మికుంట లోని ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించగా వారు ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన చికిత్స కొరకు జమ్మికుంటలోని ఒక ప్రైవేటు హాస్పటల్‌కు తరలించి చికిత్స చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ విషయంపై సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరాస్వామి గౌడ్ మాట్లాడుతూ..... అనునిత్యం ప్రమాదమని తెలిసిన కడుపు నిండడం కోసం గీత వృత్తిని తప్ప మరో వృత్తి చేయలేని గౌడన్న లకు ప్రభుత్వం వారిని అన్ని విధాల ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు జక్కే వీరాస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. బాధితుడికి తాడి కార్పొరేషన్ నుండి ఆర్థిక సాయం అందేలా చూస్తానని ఆయన ఈ సందర్భంగా అన్నారు.



# అర్ధరాత్రి దొంగల హల్‌చల్

**-- 25 మంది రైతుల కరెంటు మోటార్ల వైరు దొంగతనం**

మల్యాల, (ప్రభాత వార్త):

అన్నదాత పంట పొలాలకు నిరంధించే కరెంటు మోటార్ల వైరు పై దొంగలు కన్నేసి ఏకంగా 25 మంది రైతులకు చెందిన వ్యవసాయ మోటార్ సర్వీస్ వైర్లను ఎత్తుకెళ్ళిన సంఘటన ఇది. మల్యాల అర్థరోడ్డు సమీపంలో గల వరద కాలువ వెంబడి రైతులు అమర్చుకున్న వ్యవసాయ కరెంటు మోటార్లకు స్టార్టర్ వరకు గల సర్వీస్ వైర్లను మంగళవారం అర్ధరాత్రి అపహరణకు గురయ్యాయి. బుధవారం ఉదయం రైతులు తమ పొలాలకు వెళ్ళి మోటార్ ఆన్ చేయగా పనిచేయకపోవడంతో కాలువ వెంబడి ఉన్న సర్వీస్ వైరు దొంగలు ఎత్తుకెళ్ళిన్నట్లు గుర్తించారు. ఒక్కో రైతు సుమారు 10వేల విలువ గల 50 మీటర్ల పొడవు గల వైరును అమర్చుకోగా, వాటిని దొంగలు ఎత్తుకెళ్ళడంతో స్థానిక రైతు సంఘం నాయకులు నేరెళ్ళ భూమారెడ్డి, గడ్డం రాజేష్ రెడ్డిల ఆధ్వర్యంలో రైతులు మల్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మల్యాల ఎస్ఐ చిరంజీవి సంఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించి దుండగులను పట్టుకుంటామని తెలిపారు.



# ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య విజయకేతనం

తిమ్మాపూర్, (ప్రభాత వార్త):

జాతీయ స్థాయిలో ఐఎన్‌టిఎస్ఓ నిర్వహించిన ఒలంపియాడ్‌లో స్థానిక శ్రీ చైతన్య తిమ్మాపూర్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన 115 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి రెండో దశ పరీక్షకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు తెలిపారు. విద్యార్థులను అభినందిస్తూ రెండో దశ పరీక్షకు సిద్ధం కావాలని సూచించారు. జాతీయ స్థాయిలో మంచి ఫలితాలు అందుకోవాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కృష్ణ, ఒలంపియాడ్ ఇంచార్జీ విజయ్, ఏవో జ్యోతిరెడ్డి, మమత, కృష్ణవేణి, ఉపాధ్యాయ బృందం పాల్గొని పిల్లల్ని అభినందించారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# గిరిజన ఆశ్రమ పాఠశాలలో డివిజన్‌స్థాయి సైన్స్‌ఫేర్

### ....పాల్గొన్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమోన్నత పాఠశాలలో బుధవారం కాగజ్‌నగర్ ఏటీడీఓ ఖమర్ హుస్సేన్ ఆధ్వర్యంలో డివిజన్‌స్థాయి సైన్స్ ఫేర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి, జిల్లా గిరిజన డిప్యూటిడైరెక్టర్ మణెమ్మ, జిల్లా సైన్స్ అధికారి కటకం మధూకర్, మండల విద్యాధికారి బిక్షపతి,సీజీడీఓ శకుంతల హాజరయ్యారు.ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయిలు కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ ఆశ్రమోన్నత పాఠశాలలో అదనపు గదులు, నూతన పాఠశాల నిర్మాణాలు చేపట్టాలన్న విషయాన్ని ఇప్పటికే అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. సైన్స్ ఫేర్ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత ధోరణిని వెలికి తీసి వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఒక వేదిక అని అన్నారు. డివిజన్‌స్థాయిలో నిర్వహించిన సైన్స్‌ఫేర్‌లో ఆరు అంశాలలో 84 ప్రాజెక్టులు ప్రదర్శించగా ఇందులో 12 ప్రాజెక్టులు ఎంపిక చేసి ఈనెల 10,11వ తేదీల్లో ఐటిడిఏ ఉట్నూర్‌లో ఐటిడిఏ స్థాయిలో నిర్వహించే సైన్స్ ఫేర్స్‌కు ప్రదర్శించనున్నట్లు ఏటీడీఓ ఖమ్మర్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్, ఉపాధ్యా సంఘం నాయకులు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం సైన్స్ ఫేర్ ముగింపు కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ జిల్లా డీడీ మణెమ్మ, డీసిడిఓ శకుంతల పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు. సైన్స్ ఫేర్‌లో హెల్త్ న్యూట్రేషన్, రిసోర్స్ మేనేజిమెంట్, అగ్రికల్చర్ ఫుడ్‌సేఫ్టి, గణితం మొదలగు అంశాలపై విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను సందర్శించారు. వీరిలో ఎ.అంజన్న, కె.పున్నం చంద్, కె.అనూష, జి.శిమణి, మమూరి, భాస్కర్, దీపక్, శ్రీధర్, తిరుపతి, విజయ్ కుమార్, సాగర్, శివ అనే విద్యార్థులు ఎంపిక కాగా వీరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులు సనత్ కుమార్ శాస్త్రీ, జయంతి, లక్ష్మయ్య, సిహెచ్ ప్రసాద్, గోగు అశోక్‌కుమార్, యం.బి రాజేంద్ర ప్రసాద్, కొడం రవీందర్, సరితరాణి, రాణి, ఉపాధ్యాయులు, సీఆఆర్‌టిలు, వార్డెన్‌లు పాల్గొని ఐటీడిపిఓ వరుణ్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





## విద్యార్థుల ప్రతిభకను వెలికితీసేందుకుకే సైన్స్‌ఫేయిర్

### ... టీఎల్‌ఎం మేళా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం

### ... జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మనన కనక యాదవ్‌రావు

*జైనూర్,ప్రభాతవార్త :*

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభకను వెలికి తీసేందుకే సైన్స్‌ఫేయిర్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ఏటీడీఓ. డివిజన్ స్థాయి సైన్స్‌ఫేయిర్ కార్యక్రమాన్ని పద్మ శ్రీ కనకరాజు, ఎంపిపి కుమ్ర తిరుమల, సిర్పూర్ యు జడ్పీటిసి కోవ అరుణలతో కలిసి ప్రారంభించారు. అదే విధంగా మండలంలోని అర్జున్ వాడ పాఠశాలలో నిర్వహించిన టీఎల్‌ఎం మేళాను రాష్ట్ర హాజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో సైన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న జైనూర్ ఏటిడిఓ. డివిజన్ పరిధిలోని 17 పాఠశాలకు సైన్స్‌ఫెయిర్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సైన్స్ ఫేయిర్ వల్ల విద్యార్థుల నైపుణ్యం పెరుగుతుందన్నారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతి కార్యక్రమాలు చాలా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఆయా రంగాలకు సంబంధించిన 78 ప్రాజెక్టులు తయారు చేయగా 12 మంది విద్యార్థులను విజేతలుగా ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులకు ఈనెల 10న ఉట్నూర్‌లో నిర్వహించనున్న ఐటీడీఏ స్థాయి సైన్స్ ఫేయిర్‌కు ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని అర్జున్ వాడ పాఠశాలలో నిర్వహించిన టీఎల్‌ఎం మేలాలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబోధన కోసం ప్రభుత్వం ద్వారా కల్పించబడుతున్న టీచర్స్ లర్నింగ్ మెటిరియల్ ఉపాధ్యాయులు ప్రాజెక్టులు తయారు చేయడం చాలా అభినందనీయమన్నారు. ఇలాంటి పద్ధతి ద్వారా విద్యార్థుల విద్యపట్ల శక్తి సామర్థ్యాలు పెంచవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పద్మ శ్రీ కనక రాజు, రాష్ట్ర హాజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల, డీడీ మణెమ్మ, సిర్పూర్ యు జడ్పీటిసి కోవ అరుణ; ఎంపిపి కుమ్ర తిరుమల, వైస్ ఎంపిపి చిర్లె లక్ష్మణ్, ఏటీడీఓ పురుషోత్తం, మండల విద్యాధికారి కుడ్మెత సుధాకర్, సర్పంచ్‌లు పార్వతి లక్ష్మణ్, భీంరావు, శ్యాంరావు, హెచ్‌ఎంలు జాదవ్ రమేష్, సోనేరావు, స్వర్ణలత, తదితరులు ఉన్నారు.



## పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలి

*ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :*

క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీజేపి పార్టీ కార్యాలయంలో శక్తి కేంద్ర ఇంచార్జిలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. శక్తి కేంద్ర ఇంచార్జులు పోలింగ్ బూత్‌లలో పర్యటించి బూత్ కమిటిలను పటిష్టం చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కారానికి పోరాటాలు చేయాలని సూచించారు. ఈనెల 7న స్థాయి ప్రేమల గార్డెన్లఓ. ఉదయం 10 గంటలకు పోలింగ్ బూత్ సభ్యులతో బీజేపి జాతీయ అధ్యక్షుడు జేపి నడ్డా నిర్వహించే వర్చువల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన కల్పించేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రభారి రావురి రాజేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అజ్మీర ఆత్మారం నాయక్, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, సెన్సార్ బోర్డ్ సభ్యులు భోనగిరి సతీష్ బాబు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కుమ్రం వందన, దళిత మూర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి సూర్య ప్రకాష్, జిల్లా నాయకులురాలు రాధిక, జిల్లా నాయకులు పసునూరి తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి జంజిరాల కిరణ్, సోషల్ మీడియా కన్వీనర్ ఇ. కార్తిక్, సీనియర్ నాయకులు గద్దల మల్లయ్య, పెంటయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.



## టీఎల్ఎం మండల స్థాయి మేళా

*చింతలమానేపల్లి,ప్రభాతవార్త :*

చింతలమానేపల్లి మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో బుధవారం టీఎల్ఎం మండల స్థాయి మేళాను బుధవారం నిర్వహించారు. మండలంలోని 33 ప్రైమరి పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ సోమయ్య మాట్లాడుతూ టీఎల్ఎం కార్యక్రమంలో ద్వారా విద్యార్థులకు ఉపాధ్యాయులు సృజనాత్మక బోధన చేయడం కోసం వివిధ పరికరాలతో తయారు చేసిన ప్రాజెక్టులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థులు చక్కటి చదువులు చదివి ఉన్నత శిఖరాలకు చేసుకోవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు ప్రదర్శించిన ప్రాజెక్టులకు తిలకించారు. అనంతరం పీఆర్‌టియూ టీఎస్ యూనియన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి డుబ్బుల శ్రీదేవి, ఎస్ఐ గంపుల విజయ్, ఎంపీడిఓ మహేందర్, మండల నాయకులు డుబ్బుల వెంకయ్య, పీఏసీఎస్ చైర్మన్ టొంబిరె మారుతి, ప్రధానోపాధ్యాయుడు దేవాజి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## షీటీం సేవలపై అవగాహన

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి గ్రామంలో బుధవారం షీటీం సేవలపై అవగాహన కల్పించినట్లు షీటీం ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. కుమ్రం భీం జిల్లా ఎస్పి కె.సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం సేవల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం వంజిరి గ్రామంలో మహిళలకు షీటీం పనితీరు, మహిళల అక్రమ రవాణా, హెల్ప్ డెస్క్, బాల కార్మికులు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వేధింపులు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సోషన్ మీడియా వేదింపులు లింగ సమానత్వం, తదితర వాటి గురించి మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల భద్రత కోసమే షీటీం ఏర్పాటు చేయడం జరిగిందని, షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం. 9346987215కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుళ్లు రమా, సునిత పాల్గొన్నారు.




## ఆర్టీసి బస్సు పాసుల మేళా

*బెజ్జూర్,ప్రభాతవార్త :*

బెజ్జూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆర్టీసి ఆధ్వర్యంలో బస్సు పాసుల మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వికలాంగుల నుండి దరఖాస్తులను స్వీకరించామని మండలంలోని 52 మంది వికలాంగులు పాసులకు దరఖాస్తు చేసుకున్నట్లు ఆర్టీసి ప్రతినిధి లక్ష్మణ్ తెలిపారు.

# జైనథ్‌లో ఉపాధ్యాయుల టీఎల్ఎం మేళా ప్రదర్శన

జైనథ్, ప్రభాతవార్త:

మండలంలోని మండల విద్యావనరుల కేంద్ర ప్రాంగణంలో జైనథ్ మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులతో తయారు చేసిన బోధన అభ్యసన సామాగ్రిలను ప్రదర్శించారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి జైనథ్ మండల ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ మాట్లాడారు ఉపాధ్యాయులు అన్ని పాఠశాలల నుంచి సృజనాత్మకమైన టీఎల్ఎం తయారు చేసి తీసుకు రావడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు ఎంతగానో ఉపయోకరంగా ఉంటుందని అన్నారు. ఈ యొక్క ముగింపు కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి కంటే నర్సయ్య హాజరై తమ యొక్క సందేశాన్ని అందించి ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి రాచర్ల నారాయణ, ఎఫ్ఎల్ఎస్ నోడల్ అధికారి గజేందర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సర్సన్ లింగారెడ్డి, ఎంపీడీఓ గజానన్‌రావు, గ్రామ సర్పంచ్ దేవన్న, ఎంపీటీసీ కె సుదర్శన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మద్ది లస్మన్న, పి. లక్ష్మారెడ్డి, బి. సూర్యకాంత్, వెంకటరమణ, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణకుమార్, టీయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.



# 8,9,10 తేదీల్లో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**-టీయూడబ్ల్యూజే (హెచ్-143) జిల్లా అధ్యక్షులు బేత రమేశ్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఈనెల 8,9,10 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే టీయూడబ్ల్యూ జే హెచ్-143 రాష్ట్ర జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షులు బేత రమేశ్ కోరారు. జర్నలిస్టు సంక్షేమం, అభివృద్ధి నివాస స్థలాల ప్రధాన ఏజెండగా ఈనెల 8వ తేదీన హైదరాబాద్‌లోని పటాన్ చెరువు జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో రాష్ట్ర మహాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇండియన్ జర్నలిస్టు యూనియన్ పదో ప్లీనరి మహాసభలు 9, 10 తేదీల్లో హైదరాబాద్ జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశానికి దేశంలోని 23 రాష్ట్రాలకు చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరై తీర్మానాలు ప్రవేశ పెట్టడం జరుగుతుందని, రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న హెల్త్ కార్డు, నివాస స్థలాలు, తదితర సమస్యలపై ప్లీనరీ మహాసభల్లో చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందని తెలిపారు. మీడియా అకాడమీ చైర్మన్ టీయూడబ్ల్యూజే హెచ్-143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టు ఫోరం సంఘటితంగ బల ప్రదర్శనతో పాటు మహాసభలను విజయవంతం చేసేందుకు యూనియన్ సన్నద్ధమవుతుందని తెలిపారు. ఈనెల 8న ఉదయం 8గంటల ఆదిలాబాద్ నుంచి జర్నలిస్టులు భారీ సంఖ్యలో తరలివెళ్లనున్నట్లు జిల్లా అధ్యక్షులు బేత రమేశ్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపురం రాజు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు అన్వర్, కార్యదర్శి రమాకాంత్, నాయకులు తేజ శంకర్, ప్రవీణ్, జగన్, సుధాకర్, నరేష్, కిరణ్, నరేష్‌రెడ్డి, జెకె కిరణ్, అమ్ము భాయ్, పాల్గొన్నారు.




# సీసీఐ పత్తి ధరను రూ.10వేలకు పెంచి కొనుగోలు చేయాలి

**- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

వాణిజ్య కొనుగోళ్లకు దిగిన సీసీఐ పత్తి ధరను రూ.10వేలకు పెంచి కొనుగోలు చేయాలని, ఆ దిశగా కేంద్రం చొరవ చూపాలని సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఆదిలాబాద్‌లోని సీపీఐ (ఎం) పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో పత్తి క్వింటాలుకు ప్రయివేట్‌లో రూ.8150 ఉండగా సీసీఐ రూ.8వేలకు నిర్ణయించిందని తెలిపారు. ధర లేకపోవడంతో రైతులు ఇండ్లలోనే పత్తిని నిల్వ చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఫలితంగా మూడు అగ్ని ప్రమాదాలు సంభవించాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వానికి రైతులకు ఎలాంటి ప్రేమ లేదని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినా ఇక్కడ మాత్రం పెట్రోల్, డీజిల్ వంటి ధరాలు తగ్గడం లేదన్నారు. కేంద్రం మేల్కొని ఇప్పటికైనా రైతులకు మేలు చేసేలా మంచి ధర చెల్లించేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పత్తి ధర రూ. 10వేలు చెల్లించి సీసీఐ కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9వ తేదీన కలెక్టరేట్ ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, సీనియర్ నాయకులు లంకా రాఘవులు, బండి దత్తాత్రి, ఆత్రం కిష్టన్న పాల్గొన్నారు.




# జంగో-లింగో దీక్షలు పవిత్రమైనవి...

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త: ఆదివాసుల సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవని కానిస్టేబులు దుర్వా వెంకటరమణ, సంతోష్ అన్నారు. బుధవారం మండలంలోని ముత్నూర్ గ్రామంలోని తమ నివాసంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జంగో లింగో దీక్షపరులకు అన్నదానం చేశారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దీక్ష గురువు ఆత్రం కిషన్ జంగో లింగో దేవతల ప్రవచనాలు బోధించారు. ఈ కార్యక్రమంలో శక్తి బాబా జంగో లింగో ఘన్ సంస్థాన్ పీఠాధిపతి కుమ్ర భగవంత్‌రావు, పుర్క బాపురావు, పెందూర్ పుష్పరాణి, పెందూర్ అర్జున్, పెందూర్ ప్రభాకర్, ఆత్రం రఘునాథ్, కొడప నగేష్, ఆడ హనుమంతు, పుర్క చిత్రు, ముత్నూర్ గ్రామ పటేల్ హీరా కుమ్ర జంగు, సర్పంచ్ బాగుబాయి, ఎంపీటీసీ కోవ రాజేశ్వర్ పాల్గొన్నారు.



# కేజీబీవీ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

**-టీఏవీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉయిక విష్ణు**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త: కేజీబీవీ పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఉయిక విష్ణు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని హీరాపూర్ కేజీబీవీ పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులకు 6,7,8,9 తరగతులకు సైన్స్, ఇంగ్లీష్, హిందీ, పాఠ్య పస్తకాలు రాలేదని విద్యార్థులు తెలుపుతున్నారన్నారు. విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్న విద్యార్థులకు పుస్తకాలు అందక పోవడం దారుణమన్నారు. వెంటనే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



ఆదిలాబాద్ వార్త

# పల్లె ప్రకృతి పార్కులో పిచ్చి మొక్కలు

## పట్టించుకోని ప్రజాప్రతినిధులు

నేరడిగొండ,ప్రభాతవార్త:

మండలంలోని రోల్ మామడ గ్రామంలో పల్లె ప్రకృతి పార్క్ చెప్పుకోవడానికి తప్ప అందులో మొత్తం పిచ్చి మొక్కలు ఉన్నాయి. అంతేకాకుండా ఆ పార్కులో గుర్తు తెలియని వ్యక్తులు మొక్కలను కాల్చి



వేశారు. దీనితో పెరుగుతున్న మొక్కలు కాలిబూడిదయ్యాయి. దీంతో పార్కు యొక్క రూపురేఖలు మారిపోయాయి. కనీసం పట్టించుకునే వారు లేక పార్కు ఆనవాళ్లు కూడా కనబడుట లేదు. ఒక వైపు పంచాయతీ సెక్రటరీ పట్టించుకోక ఇంకో వైపు సర్పంచ్ పట్టించుకోక పోవడంతో అంతంత మాత్రంగా మారింది. శీతాకాలంలోనే అగ్నికి మాడిపోతున్న పల్లె ప్రకృతి పార్కు వేసవికాలంలో అసలే కనిపించదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఇటువంటి పార్కులను ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని అంటున్నారు. కనీసం ఇప్పటికైనా పై అధికారులు దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

ఉట్నూర్, ప్రభాతవార్త:

మండలంలోని ఫకీర్ గుట్టకు చెందిన సామాజిక కార్యకర్త అంజాద్‌ఖాన్ గత కొన్ని రోజుల కింద బైక్ స్కిడ్ అయి పడడంతో ఈ విషయం



తెలుసుకున్న ఉట్నూర్ ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ ధవులే బాలాజీ, బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆంజాద్‌ఖాన్‌కి ధైర్యంగా ఉండాలని చెప్పారు.

# మెడికల్ క్యాంపు

ఉట్నూర్,ప్రభాతవార్త:

మండలంలోని సాలేవాడ (కే)లో హర హర మహాదేవ్ శివ శంకర్ దేవుని పూజ చేశారు. అనంతరం మెడికల్ క్యాంపును ఉట్నూర్‌మండల వైస్ ఎంపీపీ దావులే బాలాజీ సందర్శించారు. డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సల్గార్ రవీందర్, డాక్టర్ శ్రీరామ్ పాల్గొన్నారు.



# బీజేపీ అధికారంలోకొస్తే పేదలందరికి డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు అందిస్తాం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వస్తే మండలంలోని పేద ప్రజలందరికీ డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు అందిస్తామని బీజేపీ రాష్ట్ర నాయకులు బోస్లే మోహన్‌రావు పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా ముధోల్ మండల కేంద్రంలోని స్థానిక డీలక్స్ ఫంక్షన్‌హాల్లో డబుల్‌బెడ్‌రూమ్స్ దరఖాస్తులు, సొంత ఇళ్లులేని పేదల ప్రజలతో సభ ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు బోస్లే మోహన్‌రావు పాటిల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నియంతృత్వ పోకడలతోకూడిన పరిపాలన కొనసాగిస్తున్నాడని, దీంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. మోసపూరిత హామీలతో రెండుసార్లు గద్దెనెక్కి ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చాడని ఎద్దేవచేశారు.ఎన్నికల సమయం వచ్చే సరికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని, జాగ ఉన్నవారికి ఇంటి నిర్మాణం కొరకు 5 లక్షల రూపాయలు ఇస్తామని 2018లోనే హామీనిచ్చారన్నారు. కాని ముఖ్యమంత్రి పదవి చేపట్టి 8 సంవత్సరాలు పూర్తయిందని, అయినప్పటికి ఆ హామీలను గాలికి వదిలేశాడని మండిపడ్డారు. జాగ ఉన్నవారికి 3 లక్షలు ఇస్తామని కొత్త డ్రామా ఆడుతున్నారని అన్నారు. పేదల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి నేడు పేద ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించలేని చేతకాని వ్యక్తి అని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. బీజేపి అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల ప్రజల సొంతింటి కళ నెరవేరుస్తామని అన్నారు. అర్హులైన పేదలకు కేసీఆర్ ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూమ్, జాగ ఉన్నవారికి 5 లక్షలు ఇవ్వని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు, ప్లకార్డులతో నిరసన తెలిపారు.





# బాధిత కుటుంబానికి టిజెఎస్ నాయకుల పరామర్శ

ముధోల్, ప్రభాతవార్త :

లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామానికి చెందిన హరీష్ ప్రమాదవశాత్తు ఇటీవల మరణించగా హరీష్ కుటుంబాన్ని తెలంగాణ జన సమితి (టిజెఎస్) ముధోల్ నియోజకవర్గ ఇంచార్జి సర్దార్ వినోద్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను తెలుసుకుని హరీష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భోజేందర్, దశరథ్, గంగాధర్, సంతోష్ తదితరులు ఉన్నారు.

# డబుల్‌బెడ్‌రూమ్స్, నూతన కలెక్టరేట్ పనులపై కలెక్టర్ సమీక్ష

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం, నూతన కలెక్టరేట్ రోడ్డు పనులపై జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అలీ పాలనాధికారి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడేతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ గ్రామాల్లో, పట్టణాల్లో జరుగుతున్న శానిటేషన్ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లోని తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనాలు ఎంతమేరకు పూర్తయ్యాయని సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో శానిటేషన్ విధులపై నిర్లక్ష్యం వహించరాదని అధికారులను గట్టిగా హెచ్చరించారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్‌లోని డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం పనుల తీరును పురోగతిపై సమీక్షించి, నిర్మల్‌లో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల సర్వే నిర్వహించి అర్హులైన వారిని గుర్తించి గ్రామసభ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెయింటింగ్ కలరింగ్ అన్ని హంగులతో రెండుపడకల గదుల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నూతన కలెక్టరేట్ రోడ్డు నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో, ఎంపిడీవోలు, ఆర్‌అండ్‌బి, ఇఇపిఆర్, ఎంపివోలు మున్సిపల్ కమీషనర్‌లు తదితరులు పాల్గొన్నారు.



# ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్ : ఎస్సై సాయికుమార్

ముధోల్, ప్రభాతవార్త :

లోకేశ్వరం మండలంలోని బాగాపూర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడిచేసి జూదం ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకున్నామని ఎస్సై జి.సాయికుమార్ తెలిపారు. ఈ దాడిలో 3550 రూపాయలు స్వాధీనం చేసుకుని సీజ్ చేశామని ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా గంజాయి, మట్కా, పేకాట, గుడుంబా లాంటి తదితర అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మండల ప్రజలకు సూచించారు.



# సక్ష్యం ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

## సక్ష్యం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు

నిర్మల్, ప్రభాతవార్త :

అంధుల ఆరాధ్యదైవం లూయిస్‌బ్రెయిలీ 213వ జయంతి వేడుకలను సక్ష్యం( సమదృష్టి క్షమత వికాస్ అనుసంధాన్ మండల్) ఆధ్వర్యంలో శాంతినికేతన్ దివ్యాంగుల మానసిక పునరావాస కేంద్రంలో బుధవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సక్ష్యం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు హాజరై లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ బాల్యంలోనే రెండు కండ్లు కోల్పోయి చూపును పోగొట్టుకున్నాడని, కాని ఆత్మవిశ్వాసంతో అంధుల పాఠశాలలో చేరి విద్యనభ్యసించారన్నారు. 12 చుక్కల సంక్షిప్త లిపిని, 6 చుక్కల సరళమైన లిపిని రూపొందించారని పేర్కొన్నారు. సంగీత విద్యను అభ్యసించేవిధంగా ప్రత్యేక అంధుల సంగీత భాష నోట్స్ కూడా రూపొందించారన్నారు. దివ్యాంగులకే కాకుండా సకలాంగులకు కూడా స్ఫూర్తి ప్రధాతగా నిలిచారని తెలిపారు. ఈ వేడుకల్లో కేక్ కట్‌చేసి మానసిక దివ్యాంగులకు పంచిపెట్టి అరటిపండ్లను కూడా అందించారు. ఈ కార్యక్రమంలో సక్ష్యం బాధ్యులు పంచబడి మహేష్, నూకల విజయ్‌కుమార్, కత్రోజీ అశోక్, శ్రీవాణి, శాంతినికేతన్ ప్రిన్సిపాల్ సాయి ప్రసాద్, రేఖ, వాసుదేవ్, ఉమ తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి విఠోలి తాండలో క్రికెట్ పోటీలు

ముధోల్, ప్రభాతవార్త :

ముధోల్ మండలంలోని విఠోలి తాండలోని సేవాలాల్ గ్రౌండ్‌లో తమ పూర్వీకుల జ్ఞాపకార్థం బుధవారం రోజు నుంచి క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు జె.అవినాష్, గోవింద్, బాలు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన టీములకు క్రికెట్ టీముకు రూ.30051, ద్వితీయ బహుమతిగా 15051, అదేవిధంగా కబడ్డీలో గెలుపొందిన జట్టుకు రూ.10051, ద్వితీయ బహుమతి రూ.5051లు అందజేస్తామని చెప్పారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 8688841838, 756237707 లకు సంప్రదించాలని కోరారు.

# డాక్టర్ కిరణ్ సేవలు అభినందనీయం

## - ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

డాక్టర్ కిరణ్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రిలో రోగులకు డాక్టర్ కిరణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్య ఉచిత అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రోగులకు నిత్యం టిఫిన్ అందించేందుకు కృషి చేయడం సంతోషంగా ఉందన్నారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలన్నారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. రోగులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని వెల్లడించారు. అనంతరం డాక్టర్ కిరణ్ కుమార్‌ను ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పిప్పెర కృష్ణ, సూపరిండెంట్ కాశీనాథ్, లీడర్లు దేవిదాస్, తోట రాము, రోళ్ల రమేష్, గణేష్ జాదవ్, పెండప్ కాశీనాథ్, నిజాం వేణుగోపాల్, వడేకర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన

పెంచికల్‌పేట్,ప్రభాతవార్త :

మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎస్‌ఐ విజయ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్‌లో జరుగుతున్న మోసాలు, నేరాలపై, మొబైల్ వల్ల పిల్లలకు జరిగే ఇబ్బందులపై, సోషల్ నెట్‌వర్క్‌లలో ఎవరైనా వేదించినట్లయితే పోలీసు సిబ్బందికి ఎలా సమాచారం ఇవ్వాలో అనేదానిపై వగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది సుజాత, ఉపాధ్యాయులు నగేష్, శ్రీధర్, పోలీసు సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

### ... డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త : కాగజ్‌నగర్ పట్టణంలోని కీమ్స్ ఆసుపత్రిలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్రాచారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టరన కొత్తపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ విస్తృత స్థాయి కార్యకర్తల సమ్మేళనంలో జాతీయ అధ్యక్షుడు జేపి నట్టా ఢిల్లీ నుండి వర్చువల్ వేదికగా ప్రసంగిస్తారని ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు,ఇంచార్జులు, బూత్ స్థాయి కార్యకర్తలు ప్రతీ ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, రాజమౌళిగౌడ్, పాల్వాయి హరీష్‌బాబు, జిల్లా ఉపాధ్యాక్షుడు గణపతి, అశోక్, జిల్లా కార్యదర్శి రాజేందర్‌గౌడ్, మండల అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శుళు, బూత్ అధ్యక్షులు, కేంద్ర ఇంచార్లులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త : ప్రతీ ఒక్కరు తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని డీఆర్‌డీఓ సురేందర్ అన్నారు. బుధవారం మండలంలోని బాబాపూర్ గ్రామ పంచాయతీలో స్వచ్ భారత్ మిషన్ పథకంలో నిర్మించిన



ఇంకుడు గుంతలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో రెండు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మరుగుదొడ్లకు ఒక గుంత ఏర్పాటు చేసుకున్న ఇండ్లను పరిశీలించి రెండు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని, వాటి వలన కలిగే ప్రయోజనాలను వివరించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రసాద్, సర్పంచ్ చునార్కర్ లక్ష్మి రాందాస్, పంచాయతీ కార్యదర్శి దేవరాజ్, ఎంపిటిసి, పాల్గొన్నారు.

## పురుగుల మందుతాగి బాలిక మృతి

దహెగాం,ప్రభాతవార్త : పురుగుల మందు సేవించి బాలికల మృతిచెందినట్లు ఎస్ఐ సనత్‌కుమార్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. దహెగాం మండలంలోని రాళ్లగూడ గ్రామానికి చెందిన నాగపూరి శిరీష(16) మైనర్ బాలిక తన తల్లిని నాకు పెళ్లి చేయమని అడగగా ఇప్పుడే నీకు పెళ్లి వద్దని మందలించడంతో బుధవారం ఉదయం 4 గంటలకు పురుగుల మందును తన పెరట్లో తీసుకెళ్లి తాగిందని గమనించిన తన తల్లి కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందిందని తెలిపారు. మృతురాలి తల్లి నాగపూరి స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## ప్రతిభ చాటిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

వాంకిడి,ప్రభాతవార్త : వాంకిడి మండలంలోని బెండర గ్రామంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ గోపాల్ ఆదేశాల మేరకు వైస్ ప్రిన్సిపల్ స్వామి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన జిల్లాస్థాయి యువజన ఉత్సవాల సాంస్కృతిక కార్యక్రమాలోలన భాగంగా బెండార ప్రభుత్వ డిగ్రీ కళాశాల



విద్యార్థులు జానపద గేయ నృత్యంలో మొదటి బహుమతి సాధించడం జరిగింది. గెలిచిన విద్యార్థులకు వైస్ ప్రిన్సిపల్ స్వామి అభినందన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ స్వామి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం ఒకే పరిమితం కాకుండా ఆటలలోనూ, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ముందుండాలని అన్నారు. చదువుతో పాటు ఆట పాటల్లో ఇతర సాంప్రదాయ కార్యక్రమాల్లో అన్నింటిలో ముందుండి కళాశాలకు మంచిపేరు తేవాలని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించి యువజన ఉత్సవాలకు తీసుకెళ్లాలని తెలుగు పండితుడు మల్లేశంను వైస్ ప్రిన్సిపల్ స్వామి అధినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తిర్యాని ఎంపిపి మర్సుకోల శ్రీదేవి

తిర్యాని,ప్రభాతవార్త; విద్యార్థుల్లో అభ్యాసన సామార్థ్యాలను పెంపోందించాలని తిర్యాని ఎంపిపి మర్సుకోల శ్రీదేవి పేర్కొన్నారు.బుధవారం తిర్యాని మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి ఎఫ్ఎల్ఎన్ టిఎల్ఎన్ మేళా కార్యక్రమానికి తిర్యాని తాహశీల్దార్ అనంతరాజు,ఎస్సై చుంచు రమేష్,మండల విద్యాధికారి ఎం వెంకటేశ్వర స్వామిలతో కలిసి ఎంపిపి ముఖ్య అతిథులుగా హాజరై మేళా కార్యక్రమాన్ని



ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో అభ్యాసన సామార్థ్యాలను పెంపోందించడానికి ప్రభుత్వం తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులందరూ బోధనోపకరణాలతో విద్యాబోధన చేసి విద్యార్థుల్లో అభ్యాసన సామార్థ్యాలను పెంపోదిస్తూ వారిలో విద్యను అభ్యసించాలనే జిజ్ఞాసనను పెంపోదించాలని వారు కోరారు.అనంతరం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనోపకరణాలను వారు తిలకించారు. బోధనోపకరణాలు ఎంతో విన్నూతనంగా తయారు చేసి ప్రదర్శించిన ఉపాధ్యాయులను వారు ఈ సందర్భంగా అభినందించారు.అలాగే రెబ్బెన మండాలానికి చెందిన ఉపాధ్యాయులు ఈ మేళాకు జ్యూరి సభ్యులుగా వ్యవహరించి ఉపాధ్యాయులు ప్రదర్శించిన మేళాను పరిశీలించి ఉత్తమమైన బోధనోపకరణాలన ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో నాయకపుగూడ సర్పంచ్ మధూకర్, మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి సెడ్మకి రాము,క్లస్టర్ నోడల్ అధికారి జె శ్రీనివాస్,కర్ణు,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గోన్నారు.

## మంచిర్యాల వార్త

## కేసీఆర్ సేవాదళం క్యాలెండర్ ఆవిష్కరించిన సర్పంచ్

ఎలిగేడు,ప్రభాతవార్త : కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ తెలంగాణ సంక్షేమ పథకాలతో తయారు చేసిన 2023 క్యాలెండర్ను బుధవారం ఎలిగేడు మండల కేంద్రంలో సర్పంచి బూర్ల సింధుజ



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింధుజ మాట్లాడుతూ కేసీఆర్ సేవాదళం ద్వారా నిరుపేదలను ఆదుకుంటూ ఎందుకు సహాయం చేస్తున్నారన్నారు. హమాలీలు భవన నిర్మాణ కార్మికులకు టీ షర్టులను ఆపదలో ఉన్న వారిని ఆక్కున చేర్చుకుంటున్న జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణుకు సర్పంచి సింధుజతో పాటు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం మండల అధ్యక్షుడు డింగి రాజు,ప్రధాన కార్యదర్శి రాయినవేని శ్రీనివాస్,దూడం వీరేశం,బూర్ల రాజేశం,కోడూరి రాజేశం,కే.రాజు ,శ్రీనివాస్,కొప్పరి తిరుపతి,ఎండారపు ఆంజనేయులు,కోడూరు భూమయ్యా, అభిలాష్,ముంజం శ్రీనివాస్,కుడుదుల సురేష్,ఓదెలు,కాసిపేట రవి,సబ్బు మల్లయ్యా, గట్టయ్యా, జక్కాయలకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

ఎలిగేడు,ప్రభాతవార్త : జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన కన్నం చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా నిరుపేద కుటుంబం కావడంతో తన అనుచరుల ద్వారా సమాచారం తెలుసుకున్న జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ 50 కిలోల బియ్యాన్ని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహంకాళి తిరుపతి,జూలపల్లి బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జెట్టి సతీష్,కేసీఆర్ సేవాదళం మండల ఉపాధ్యాక్షుడు సతీస్‌యాదవ్,కలువల అంజయ్యా,గొల్ల కనకయ్యా,వేల్పుల గట్టయ్యా, బుల్లంతయ్యా,గుమ్మడి స్వామి,హరీస్,కిష్టయ్యా,కిరణ్‌లు పాల్గొన్నారు.



## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత

ఎలిగేడు,ప్రభాతవార్త : జూలపల్లి మండల కేంద్రంలో టిఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సాంఘిక ప్రతిభా పరీక్షలు ప్రతిభ కనబరిచిన మెరుగు కారుణ్య శ్రీవైష్టవిలు మండల ఉత్తమ ప్రతిభ కనబరిచినందున విద్యార్థులకు మీకోసం ఫౌండేషన్ అధ్యక్షుడు కోడూరి మహేష్,సింగిల్విండో చైర్మన్ వెంకటయ్య చేతుల మీదుగా డిక్షనరీలను నగదును అందజేశారు. విద్యార్థులు స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గ్రామానికి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులను పట్టుదలతో చదివిస్తూ ఈ స్థాయికి తీఉకు వస్తున్న ఉపా ధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండి రాజ య్యా, భీముల శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# చివరి ఆయకట్టు వరకు నీరందించాలి

- యాసంగిలో సాగు విస్తీర్ణం పెరిగింది - మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** యాసంగిలో చివరి ఆయకట్టు వరకు సాగుకు నీరు అందించాలని రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధికారులకు సూచించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన ఇరిగేషన్ శాఖ అధికారులు, గుత్తేదారులతో జిల్లా స్థాయి ఇరిగేషన్ అడ్వైజరి బోర్డు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ... ప్రపంచంలోనే నీటి ఎద్దడి లేని రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధిని సాధించిందని అన్నారు. కరీంనగర్ జిల్లాలోని 11 మండలాల్లో 1,31,768 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పంటలకు కాకతీయ కాలువ ద్వారా సాగు నీటిని అందించడం జరుగుతుందన్నారు. రబీ, యాసంగి, పంటకాలంలో డి83,86 కెనాళ్ళ ద్వారా దిగువకు నీటిని విడుదల చేసేముందు ఓవర్‌ఫ్లో వలన రైతులకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నీటి అవసరం ఉన్న చోట, ఓటిలను ఏర్పాటు చేసి నీటిని తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనులలో నిర్లక్ష్యంగా వ్యవహరించే గుత్తేదారులపై కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. అచ్చంపేట నుండి నాగుల మల్యాల వరకు చేపట్టిన ఫీడర్ చాల్ 16 కిలోమీటర్లన్నర మేర చేపట్టిన లెఫ్ట్ కెనాల్ పనులను జనవరి 31లోగా పూర్తి చేయాలని అన్నారు. 288.52 లక్షల అంచనాలతో జిల్లాలో 108 ఓటిల నిర్మాణాలను ప్రారంభించగా, ఇప్పటి వరకు 64ఓటిల నిర్మాణాలను పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. నిర్మాణాల కొరకు అదనపు నిధులు అవసరం ఉన్న చోట ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపించాలని, అదేవిధంగా నాగులచెరువు, బద్దిపెల్లి చెరువులను ఓటిల ద్వారా నింపాలని సూచించారు. కెనాల్ నిర్మాణ పనులలో ఎదురయ్యే భూసంబంధిత, ఆర్థిక సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. మానకొండూర్, చొప్పదండి, హుస్నాబాద్ నియోజకవర్గాలలో ఎక్కడా కూడా నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకూడదని, అసంపూర్తిగా ఉన్న కెనాల్, ప్రాజెక్టుల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకొని, చెరువులు, కుంటలు నీటితో జలకళను సంతరించుకోవాలని పేర్కొన్నారు. చివరి ఆయకట్టు వరకు నీటిని అందించేలా ముందస్తు ప్రణాళికను రూపొందించుకోవాలని తెలిపారు. చెరువు ప్రాంతాలను అక్రమించిన వారిపై చర్యలకు ఉపక్రమించాలని, చెరువులను కాపాడాలని అన్నారు. యాసంగి, రబీ సీజన్ 2022-23లో 22,037 ఎకరాలకు ఎల్ఎండి ద్వారా, 1,04,307 ఎకరాలకు ఎస్సారెస్పీ ద్వారా దిగువకు నీరు అందించాలన్నారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 36618 ఎకరాలకు నీరు అందించాలని సూచించారు. జిల్లాలో 23 చెక్ డ్యాంల నిర్మాణాలను చేపట్టగా 90 శాతం కంటే ఎక్కువ పనులను ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మిషన్ కాకతీయ ఫేస్ -1 నుండి ఫేస్ -4 వరకు 554 పనులు చేపట్టగా నేటి వరకు 458 పనులు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, సతీష్‌కుమార్, ఆదనపు కలెక్టర్ జివి శ్యాంప్రసాద్‌లాల్, శిక్షణ కలెక్టర్ లెనిన్ వాత్సల్ టొప్పో, ఇరిగేషన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీబీ వ్యాధిగ్రస్తులకు అదనపు పోషకాహారం పంపిణీ

- కార్యక్రమంలో పాల్గొన్న డిఎంహెచ్‌వో సుమన్ మోహన్‌రావు








**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో టిబి వ్యాధిగ్రస్తులకు డిఎంహెచ్‌వో సుమన్ మోహన్‌రావు చేతుల మీదుగా అదన పోషకాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుమన్ మోహన్‌రావు మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రస్తులు మంచి పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. టీవీ వ్యాధిగ్రస్తులకు అదన పోషకాహారాన్ని అందించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గుడ్ల రవి, టిబి నిర్మూలన అధికారి రజిత, వైస్ చైర్మన్ పి.వేణు కుమార్, కోశాధికారి శివప్రసాద్, కార్యదర్శి శివ ప్రసాద్, సభ్యులు రావల్లి ఆనందం, నీలి శ్రీనివాస్, ఎల్లంకి శ్రీనివాస్, టీబీ సూపర్‌వైజర్ రాజు, ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా కార్డులు ఇచ్చారు.. పింఛన్‌లు మరిచారు

-నాలుగు నెలలుగా ఎదురుచూస్తున్న అర్హులు
-అధికారుల నిర్లక్ష్యంతో పంఛన్ వస్తలేదంటున్న బాధితులు






**కోనరావుపేట,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అందించే ఆసరా పింఛన్‌కు అర్హులంటూ నాలుగు నెలల క్రితం ఆసరా కార్డులు అందజేశారు. కానీ ఇప్పటికి వారి ఖాతాలో ఒక్క రూపాయి కూడా జమా కాలేదని ఫించన్‌దారులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన ఆసరా కార్డులు పొందిన అర్హులు ఎంపీడీవో కార్యాలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని విధాలుగా అర్హులమైనా తమను గుర్తించిన ప్రభుత్వం నాలుగు నెలల క్రితం ఆసరా కార్డులు మంజూరు చేసింది. దీంతో తమకు ఫించన్ తమ ఖాతాల్లో పింఛన్ పైసలు జమా అవుతాయిన సంబుర పడ్డ తమకు నిరాశే మిగిలిందన్నారు. అధికారులు నిర్లక్ష్యంతో నాలుగు నెలలుగా ఒక్క రూపాయి కూడా తమ ఖాతాల్లో పైసలు జమా అవుతాలేవన్నారు. గ్రామంలో ఉన్న కార్యదర్శిని ఎన్ని సార్లు కలిసిన పట్టించుకోకపోవడంతో ఎంపీడీవో రామకృష్ణను కలిసి తమ గోడు వెల్లబోసుకున్నామన్నారు. తమకు వెంటనే పింఛన్ పైసల్ ఖాతాల్లో జమా చేసి, వృద్ధాప్యంలో ఆదుకోవాలని పింఛన్‌దారులు వేడుకుంటున్నారు. వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా ఉన్నారు.

# నేడు పట్టణంలో మంత్రి హరీష్‌రావు పర్యటన





**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలో నేడు బస్తీ దవాఖానా, డయాలసిస్ సెంటర్‌లను ప్రారంభించేదుకు ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పర్యటించనున్నారు. పలు అభివృద్ధి ప్రారంభించే దృష్ట్యా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు జరుగుతున్న అభివృద్ధి పనులు, ఏర్పాట్లను పర్యవేక్షించారు. మంత్రి పర్యటన దృష్ట్యా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, సెంటర్‌లో పలు సూచనలిచ్చారు. మంత్రి పర్యటన సందర్భంగా సెంటర్ పరిసర ప్రాంతాలను మెట్‌పల్లి డీఎస్పీ రవీంద్రరెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, ఎంపీపీ తోట నారాయణ, మున్సిపల్ కమీషనర్ ఆయాజ్, కోరుట్ల ఎస్సై సతీష్‌లతో పాటూ టీఆర్ఎస్ నాయకులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమీషనర్ బదిలీ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమీషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎస్.చంద్రశేఖర్ రెడ్డి బదిలీ అయ్యారు. జనరల్ అడ్మినిస్ట్రేషన్ స్పెషల్ బి డిపార్ట్‌మెంట్‌లో 29 మంది ఐపిఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు మంగళవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం పోలీస్ కమీషనర్‌గా కొనసాగుతున్న ఎస్.చంద్రశేఖర్ రెడ్డిని మల్టీజోన్ 1 ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా బదిలీ చేశారు. కాగా రామగుండం పోలీస్ కమీషనర్‌గా ఎస్.చంద్రశేఖర్ రెడ్డి గత 16 నెలల కాలంగా కొనసాగారు. ఈ బదిలీల్లో రామగుండం పోలీస్ కమీషనర్‌గా ఇంకా ఎవరికి బాధ్యతలను అప్పగించలేదు.

# క్రీడలు ఉద్యోగులకు మానసికోల్లాసం కలిగిస్తాయి

- బహుమతులను అందించిన సిపి చంద్రశేఖర్

**రామగిరి, జనవరి04, ప్రభాతవార్త:** వివిధ క్రీడలు పోలీస్ ఉద్యోగులకు మానసకోల్లాసం కలిగిస్తాయని రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ బుధవారం అన్నారు. వివరాల్లోకి వెళ్తితే మండలంలోని సెంటినరీకాలనీలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో బుధవారం రెండోరోజు జరిగిన పెద్దపల్లి పోలీస్ ప్రెమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీకి ముఖ్యఅతిథిగా సిపి హజరైయ్యారు. ఈక్రమంలో ముందుగా పోటీల్లో పాల్గొంటున్న ఆరు సర్కిల్ జట్లురు పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన వారినుద్దేశించి మాట్లాడారు. నిత్యం పోలీస్ ఉద్యోగంలో బిజీబిజీగా ఉండే ఉద్యోగులు ఏదో ఒక ఆటను ఎంచుకొని ఆడటం వల్ల క్రీడలు ఉద్యోగులకు మానసికోల్లాసం కలిగిస్తాన్నారు. అదే విధంగా ఆటలతో శరీరకంగా, ఆరోగ్యంగా ఉండటం జరుగుతుందన్నారు. అలాగే ఈఆటల ద్వారా అధికారులతో క్రింది స్థాయిసిబ్బంది మధ్య ఉన్న అగాధం తొలిగిపోయి వృతిరీత్యా సంబంధాలు ఏర్పాడతాయన్నారు. పోలీసు ఉద్యోగులకు ఈలాంటి పోటీలు ఎప్పుడు నిర్వహించిన తనవంతుగా సహాయసహకారాలు అందిస్తానన్నారు. అనంతరం ఉద్యోగులతో కలిసి క్రికెట్ ఆడి ఉద్యోగులను ప్రోత్సహించారు. అదే విధంగా ఈపోటీల్లో 32పరుగుల తేడాతో గెలిచిన గోదావరిఖని టూటౌన్, మంథని జట్టుకి బహుమతులను అందిజేశారు. ఈకార్యక్రమంలో డిసిపి సిహెచ్.రూపేష్, పెద్దపల్లి, గోదావరిఖని, ఎసిపిలు సారంగపాణి, గిరిప్రసాద్, సిఐలు సతీష్, ఇంద్రసేనారెడ్డి, ప్రదీప్, చంద్రశేఖర్, రమేష్, వేణుగోపాల్, రామగిరి ఎస్సై కటికే రవిప్రసాద్, కమాన్‌పూర్ ఎస్సై మస్తాన్, పోలీస్ క్రీడకారులు సంతోష్‌కుమార్, ప్రవీణ్, రమేష్, ముజాహిద్, అనిల్‌కుమార్, సుందర్‌సింగ్, శరత్, తదితరులున్నారు.

